## మంచి నీటిని అందించడంలో గత ప్రభుత్వాలు విఫలం




మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం15, అక్టోబర్, 2022 | 16 పేజీలు


# చుక్క పడకుంటే చుక్కలే..



- పెన్సిల్ చుక్కలేకుంటే ఫైల్ తిరస్కరణ
- ప్రైవేట్ బ్రోకర్లతో అధికారుల చెట్టపట్టాల్
- అగ్రికల్చర్ ట్రాక్టర్ల విషయంలోనూ అక్రమ వసూళ్లు
- ఆన్‌లైన్ పేరుతో అనధికారిక దందా
- వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో భారీ అక్రమాలు




2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

చుక్కల కోడింగ్‌తో వరంగల్ రవాణా శాఖ కార్యాలయం అధికారులు చుక్కలు చూపెడుతున్నారు. తమకు అందిన ఫైళ్ళలో పెన్సిల్ చుక్కలేని ఫైళ్ళను పక్కన పెడుతుండటం అధికారులకు బ్రోకర్లకు నడుమ లోపాయికార ఒప్పందాలకు దర్పణం పడుతుంది. పేరుకు ఆన్‌లైన్ సేవల ముసుగు వేసుకున్నప్పటికీ కాసులు ఇవ్వందే ఫైళ్లు కదలని పరిస్థితి నెలకొంది. అగ్రికల్చర్ ట్రాక్టర్ల విషయంలోనూ ఈ అక్రమాల నుండి ఎటువంటి మినహాయింపు లేకపోవడం అధికారుల చేతివాటానికి అద్దంపడుతోంది. ఫైల్‌కింద పచ్చనోట్లు లేనిదే ఓ అధికారి సంతకాలు చేయని తీరు ఆ శాఖ అక్రమాలకు నిలువెత్తు నిదర్శనం అవుతోంది. కార్యాలయంలో జరిగే ప్రతి పనికీ ఒక రేటు కట్టి వాహనదారులను దోచుకు తింటున్న వైనం ఆశాఖకే మాయని మచ్చగా మారుతోంది.

## కలవరపడుతున్న ఖాకీలు

- పోలీస్‌శాఖ బదిలీల్లో ప్రజా ప్రతినిధుల జోక్యం
- మనస్సాక్షి చంపుకోలేక చితికి పోతున్న పోలీసులు
- ప్రజల నుండి ఆరోపణలు ఎదురుకుంటున్న అధికారులు
- లా అండ్ ఆర్డర్ పోస్టింగ్‌కు రావాలంటే జంకుతున్న వైనం




16లో..

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతిష్టాత్మాకంగా నిర్వహించాల్సిన లా అండ్ ఆర్డర్ వ్యవస్థ గాడి తప్పినట్టు కనిపిస్తోంది. ప్రజలకు పోలీసులకు మధ్య నడవాల్సిన ఫ్రెండ్లీ పోలీస్ పాలనపై ప్రజా ప్రతినిధుల నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. కమీషనరేట్ పరిధిలోని కొన్ని పోలీస్ స్టేషన్లలో సామాన్యులకు జరగాల్సిన న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. అధికార పార్టీ లీడర్ల వత్తిళ్లతో కోందరు పోలీసుల విధులకు ఆటంకం కలిగించండంతో ఏంచేయాలో అర్థం కాక సతమతమవుతున్నారు. నిక్కచ్చిగా వ్యవహరించలేక బాధితుల నుండి ప్రజల నుండి అపవాదు ఎదురు కోవాల్సి వస్తుంది.

## ఇష్టారాజ్యంగా ఆర్టీసీ టెండర్లు



16లో..

- భద్రాచలం డిపో అధికారుల నిర్వాకం
- నిబంధనలకు తిలోదకాలు
- ఆందోళన చెందుతున్న నిర్వహకులు
- సొంత నిర్ణయాలతో సమస్య జఠిలం

వెంకటాపురం (నూగూరు), ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఖమ్మం రీజియన్ భద్రాచలం డిపో ఆర్టీసీ అధ్వర్యంలో నిర్వహణలో ఉన్న కంప్లెక్స్ షాపుల టెండర్ల విషయం వివాదాస్పదంగా మారుతుంది.

## గుట్టను మింగుతున్న మైనింగ్ అధికారులు

- జిల్లా నడిబొడ్డున గుట్టల్లో బాంబుల మోత
- వారి కనుసైగల్లోనే అక్రమ తవ్వకాలు
- మంచుగడ్డలా కరిగిపోతున్న గుట్టలు
- చేతివాటాకు అలవాటుపడ్డ అధికారులెవరు?

మహబూబాబాద్, ప్రభాతవార్త:

సామాన్య వ్యక్తి ఏదైనా పని చేయాలంటే ఖచ్చితంగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని పనిని చేపట్టాలి. ఒకవేళ ఆ సామాన్య వ్యక్తి ఆ శాఖకు సంబంధించిన అధికారులెవరో తెలియక చిన్నపాటి పనిని మొదలుపెడితే వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని పనులను నిలుపుదల చేసి సామాన్య వ్యక్తికి మోయలేనంత భారంగా జరిమానాలు విధిస్తారు. ఇదిలా ఉండగా అంగబలం, ఆర్థిక బలం, రాజకీయ పలుకుబడి, అందులో అధికార పార్టీకి చెందిన బడా నాయకులైతే ఏ అధికారి అనుమతులు అవసరం కూడా లేదు. యథేచ్ఛగా ఏ పనినైనా చేసుకోవచ్చు. ఎందుకంటే ఆ వ్యక్తిలో ఉన్న రాజకీయ పలుకుబడి సంబంధిత శాఖాధికారులను అటువైపు రానీయకుండా చేస్తుంది.

2లో..



# చుక్క పడకుంటే చుక్కలే..

(మొదటి పేజీ తరువాయి..)

వాహనదారులకు మెరుగైన సేవలు అందిస్తూ దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ప్రభుత్వం ఆన్‌లైన్ వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇప్పటి వరకు ఆ శాఖలో ఉన్న అవినీతిని రూపుమాపేందుకు ఆన్‌లైన్ సేవలను ప్రవేశపెట్టినప్పటికీ మామూళ్లకు అలవాటుపడిన అక్రమ అధికారుల్లో మాత్రం మార్పు తీసుకురాలేకపోతుంది. ఆన్‌లైన్ ద్వారా సేవలు పొందుదామని కార్యాలయానికి వచ్చిన వాహనదారులకు రవాణాశాఖ అధికారులు అడ్డగోలు కొర్రీలు పెట్టి ఫైళ్లను పక్కన పడేస్తున్నారు. ఎప్పటిలాగానే అధికారులకు కావాల్సిన మామూళ్ల కోసం దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితిని తీసుకువస్తున్నారు. వచ్చిన మామూళ్లను అధికారులు ప్రైవేట్‌గా వ్యక్తులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా కలెక్షన్ చేసుకుంటున్నారు. కౌంటర్లలో పనిచేసే అధికారులు ప్రైవేట్‌గా ఒక్కొక్కరి చొప్పున సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక ఉన్నత స్థాయి అధికారులు ఇద్దరు, ముగ్గురి చొప్పున ఏజెంట్లను నియమించుకొని ఈ తతంగాన్ని కొనసాగిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, లెర్నింగ్, రిజిస్ట్రేషన్లు, బండ్ల బదలాయింపులు, ఫిట్‌నెస్‌లు, పని ఏదైనా ఆర్‌టీవో, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లకు సంతకాలు, వాహన పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే పనులు జరుగుతాయి. వాహనదారులు పనులు జరగాలంటే మామూళ్లు పక్కాగా అప్పుడే ముట్టచెప్పాల్సి ఉంటుంది. వారు పెట్టుకున్న ప్రైవేటు వ్యక్తుల ద్వారా తీసుకుంటుంటారు. ఆ వ్యక్తులు ఫైల్స్‌ను చూసి పనికి ఇంత డబ్బులు అని తీసుకుని సంతకాలు చేస్తారు. అధికారులకు వాటిని చూసుకుని ఫైల్స్‌ను పాస్ చేస్తుండటం పరిపాటిగానే జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అక్రమ దందాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అగ్రికల్చర్ ట్రాక్టర్ల విషయంలోనూ అక్రమ వసూళ్లు.

రైతుల అగ్రికల్చర్ ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్లు, బదలాయింపులపై ఓ ఉన్నత స్థాయి అధికారి అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నట్లు సమాచారం. రైతులు వినియోగిస్తున్న అగ్రికల్చర్ ట్రాక్టర్లకు ఆ అధికారి సంతకం చేయడానికి రూ.2200లు తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5 ఎకరాల భూమితో పాటుగా పాస్‌బుక్‌లను కలిగి ఉండాలి. అప్పుడు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయడం కాని ఇతర వ్యక్తి కొనుగోలు చేసుకుంటే వారికి బదలాయింపు కాని జరుగుతుంది. కాని చాలా మంది రైతులకు అంత భూమి ఉండకపోవడంతో ఆ అధికారి ఆడిందే ఆట, అడిగిందే మాట అన్నట్లుగా చేసేది ఏమీ లేక అడిగినంత ముడుపులు ముట్టచెప్పడం తప్పనిసరి అవుతుంది. ఆర్టీఏ కార్యాలయానికి ప్రతిరోజు ట్రాక్టర్లు రిజిస్ట్రేషన్, బదలాయింపు కోసం వస్తుంటాయి. వాస్తవానికి ప్రభుత్వం రైతులకు సంబంధించి ఇటువంటి టాక్స్‌లను రద్దు చేసింది. ఈ విషయం తెలియని రైతులు ఆ శాఖ అధికారులు అడిగినంత డబ్బులు ఇస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమి ఉండి పాస్‌బుక్ లేకపోతే రూ.550లు చలానాతో రైతులకు ట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ చేయడం, వేరే రైతులకు బదలాయింపు చేయడం జరగాలి. కాని ఇందుకు భిన్నంగా అధికారులు ఇవి ఏమీ చెప్పకుండా రైతుల వద్ద నుంచి అందిన కాడికి జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇలా జరుగుతున్న అక్రమాల పర్వంపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# కలవర పడుతున్న ఖాఖీలు...

(మొదటి పేజీ తరువాయి..)

పోలీస్ శాఖలో ఒకప్పటి పరిస్థితులు లేకపోవడంతో అల్లరి మూకలు, గంజాయి, డ్రగ్స్ ప్రభుత్వం నిషేదిత వ్యవహారాలను చక్క దిద్దడంలో పూర్తి స్థాయిలో సక్సెస్ కాలేక పోతున్నారు. ఏది ఏమైనా గ్రేటర్ వరగంల్ కమీషనరేట్ పరిధిలో పోలీసులు విధులు నిర్వంహిచాలంటే సవాలుగా మరుతోందని కొందరు సీనియర్ పోలీసులు వాపోతున్నారు.

### పోస్టింగుల్లోనే వ్యత్యాసం...

స్థానిక పోలుస్ స్టేషన్లో ఓసబ్ ఇన్స్పెక్టర్ గా పోస్టింగ్ కావాలంటే సంబంధింత శాసన సభ్యుని లెటర్ కావాల్సి రావడంతోనే లా అండ్ అర్డర్ విధులకు ఆటంకం ఆజ్యం పోసుకుంటుంది. పోస్టింగ్లకు అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేఖలు రాస్తేనే ఉత్తర్వులు వెలువడాలని స్పష్టమైన అదేశాలు ఇవ్వడంతో అంతా ఉల్టాపల్టాగా మారిపోతోంది, కొన్ని చోట్ల

పోస్టింగులకు సెపరేట్ రేటింగ్ ఉటుందని చాలా సందర్బాల్లో బహిర్గతంగా ప్రచారం కావడం చూస్తూనే ఉంటున్నాం అలాంటప్పుడు సెపరెట్ రేటింగ్ లో వచ్చిన అధికారి సంయమనం పాటించి విధులు ఎలా నిర్వహిస్తాడని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒక వేళ ప్రజా ప్రతి నిధుల రేకమండ్ తో వచ్చిన అధికారని ఆ నాయకుడే కాకుండా తోక చుట్టం కూడా అధికారిని ఏదో ఒక రకంగా అజమాయిషి చేలాయిస్తున్నారని గతంలో ఆరోపణలు ఉన్నాయి. రాత్రికి రాత్రి పోస్టింగులు మార్చి అనుకూల అధికారులను తెచ్చుకున్నా నాయకుల స్వంత లాభాలను ఆశించకుండా ప్రజలకు ఎలా న్యాయం చేస్తారన్న విమర్శలు ఉన్నాయి. మరి కొందరు నాయాకులు ఏకంగా అధికార ప్రార్టితో వైరం పెట్టుకున్నా ప్రశ్నించినా పోలీసులతో అక్రమ కేసులు పెట్టించి తమ ప్రార్టీలోకి చేర్చుకున్న ఘటనలు తారస పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పోలీసుల పరిస్థితి మరీ దయనీయంగా మారిపోయిందని గడగడలాడించిన పోలీసు అధికారులు ఇప్పుడు గజగజ వణకుతూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి తయారైందని మేదావులు సామాజిక వేత్తలు విమర్శిస్తున్నారు. శాంతి భద్రతల పోస్టింగ్ కోసం ఎమ్యేల్యేలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేసి చేసి విసిగిపోయి తమ లక్ష్యాన్ని సాధించుకుంటున్నారు.

### అభద్రతా భావంతో విధులు ...

ఎలాగో పోస్టింగ్ తెచ్చుకున్న తరువాత రెండేళ్ల పాటు ఒకే చోట ఉంటామా లేదా అన్న నమక్మం కూడా లేకుండా పోయింది. కొన్ని ప్రాంతాల పోలీసు అధికారులకు పూర్తికాలం గడవక ముందే తమకన్నా బలవంతుడు వెళ్లి ఫైరవీ చేసుకుని పోస్టింగ్ తెచ్చుకుంటే తాను సీటు ఖాళీచేయాల్సి వస్తుందన్న భయం వారిని వెంటాడుతూనే ఉంది. ఈ మధ్య కాలంలో వరంగల్ కమిషనరేట్ పరిదిలోని ఓ ఏసిపి సంవత్సరం పూర్తి కాగానే తనను బదిలీ చేయించారన్న ఆరోపణలు పోలీసు శాఖలో వినిపించాయి. నగరంలోని ఓ మహిళ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ తన పోస్టింగ్ కాలం కాకుండానే స్థానిక ఎమ్మెల్యేను కాదని పోలీసు బాస్ ఆదేశాలతో వచ్చాడని మరీ ఇంకో అధికారిని తెప్పించు కున్నాడు. దీంతో పోస్టింగ్ ఉత్తర్వులే కాదు పిరియడ్ ముగిసే వరకూ అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులు ఒత్తాల్సిన పరిస్థితి ఏర్పడింది లేనట్టయితే నేతల ఆగ్రహనికి గురై వెకెన్సీ రీజర్వుకు బదిలీ కావాల్సి వస్తుందన్న ఆందోళన వ్యక్తం అవుతున్నది. చాలామంది అధికారుల్లో, దీంతో అధికార పార్టీ నాయకులు ఏం చేసినా పట్టించుకోకుండా చట్టాలకు పని చేప్పకుండా కళ్లప్పగించి పనిచేయాల్సిందే తప్ప మరో గత్యంతరం లేకుండా పోయిందని వాస్తవం శాంతి భద్రతల సమస్యను నియంత్రణలో పెట్టడం కానీ, నేరస్థులను కట్టడి చేయడం వంటీ చర్యల పై పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించలేక పోతున్నారు, ఒక వేళ పోలీస్ అధికారులు చొరవ తీసుకునేందుకు సాహసించినా ఎక్కడో ఓచోట బ్రేకులు వేసుకోక తప్పని పరిస్థితే తయారైందని స్టేషన్లకు వేళ్లే బాధితుల పీటిషన్లను కూడా ఓరల్ అప్రూవల్ కాకుండా కేసులు నమోదు చేసే పరిస్థితే కోన్ని చోట్ల లేకుండా పోయిందని విమర్శిస్తున్నారు.

అధికారులకు అధిక భారం ..

నగరంలో పోలీసులు విధులు నిర్వహించాలంటే స్టేషన్ల పరిధిలో సరిపడా సిబ్బంది లేదన్నది కనిపిస్తున్న వాస్తవం. దీనికి తోడు నగరానికి మంత్రులు ఎమ్మెల్యేలు పర్యటనలు

ప్రారంభోత్సవాలు అంటూ రాష్ట్ర ప్రభుత్వం పథకాల పేరుతో పర్యటించే సరికి ఉన్న సిబ్బంది వారికి బందోబస్తుకే సరిపోతున్నారు. ఈ మధ్య కాలంలో పోలీసుల విధుల కంటే సామాజిక సేవల్లో అవగాహన కార్యక్రమాల్లో మునిగి పోతున్నారు. డ్రగ్స్ గంజాయి, హెల్మెట్, ఫోటోలు వాహన తనికిల్లో మరుకొంత సిబ్బంది నిమగ్నమౌతుంటే స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరగాలంటే నెలల కొద్దీ కాలయాపన పడాల్సి వస్తుందని బాధితులు బాహటంగానే చర్చించు కుంటున్నారు. కర్ణుడి మరణానికి వంద కారణాలు అన్నట్టుగా ప్రస్తుతం పోలీసులు విధుల్లో విఫలం కావడానికి అలాగే కారణాలు ఉన్నాయన్ని ప్రస్తుతం నగర ప్రజల్లో పోలీసు శాఖలో జరుగుతున్న చర్చ.

మంచి నీటిని అందించడంలో

# గత ప్రభుత్వాలు విఫలం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

శుద్ది చేసిన పరిశుభ్రమైన మంచినీటిని అందించడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హన్మకొండలోని చింతగట్టులోని మిషన్ భగీరథ కార్యక్రమంలో అవార్డుల్లో మిషన్‌భగీరథ అనేక అవార్డులు సాధించిన సందర్భంగా ఆశాఖకు చెందిన పలువురు ఇంజనీరింగ్ ఇతర అధికారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి నిత్యావసర నీళ్లు శుద్ధి చేసిన, పరిశుభ్రమైన, మంచినీటిని అందించడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. మోటర్లు, స్టార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. ప్రజా ప్రతినిదులు తన పదవీ కాలం నీళ్లు ఇవ్వడానికి సరిపోయేది కాదు. సీఎం కేసిఆర్ ఏ ముహూర్తాన ఈ కార్యక్రమం చేపట్టాడో కానీ అద్భుతమైన పథకాన్ని మొదలుపెట్టాడు.

నేను అసెంబ్లీలో ప్రతపక్షంలో ఉండగా అనేక సార్లు ప్రశ్నించారు. కేసిఆర్ కాస్త ఓపిక పట్టమని చెప్పారు. మిషన్ భగీరథ కార్యక్రమం అమలు చూసి నేను టిఆర్ఎస్ చేరానన్నారు. సీఎం కేసిఆర్, కేటిఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, స్మితా సబర్వాల్ తదితరులు ఎంతో కష్టపడ్డారన్నారు. ఈ శాఖ మంత్రిగా వచ్చే సరికి మిషన్ భగీరథ స్థిరీకరణ జరిగిందన్నారు. ఇప్పుడు అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. వాటిని మనం ఇవ్వాళ అనుభవిస్తున్నాన్నారు.

అనంతరం వివిధ విభాగాల్లో అవార్డులు పొందిన పలువురు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలు మోమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు సీఎంవో అధికారులు ప్రియాంక వర్గీస్, హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, కమీషనర్ ప్రవీణ్య, ఈఎస్‌సీ కృపాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుట్టను మింగుతున్న మైనింగ్ అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

ఒకవేళ ఆ అధికారులు అటువైపుకు వెళ్లి రాజకీయ నాయకులు చేస్తున్న అక్రమ పనులను నిలుపుదల చేస్తే తెల్లారేసరికి అధికారులు కూర్చునే కుర్చీలకే ఎసరొస్తుంది. రాజకీయ పలుకుబడి అంటే ఇలా ఉంటుందని అధికారులకు చూపిస్తారు.

అందుకేనేమో సామాన్యునికి ఒక న్యాయం, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తికి ఒక న్యాయం అని విమర్శలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు ప్రాంతం కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పెద్ద పెద్ద గుట్టలను పట్టపగలే బాంబులతో పేల్చి దర్జాగా చదును చేస్తున్నారు. రోజురోజుకు గుట్టలను బాంబులతో పేల్చి చదును చేస్తుంటే అరికట్టాల్సిన సంబంధిత మైనింగ్ అధికారులు నిర్లక్ష్యం చూపడం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

మైనింగ్ అధికారుల కనుసైగ లేకుండానే రాజకీయ పలుకుబడి ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు దర్జాగా గుట్టను ఎలా చదును చేస్తారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా పెద్ద పెద్ద గుట్టలను బాంబులతో పేల్చి చదును చేస్తున్న అక్రమ దళారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండు చేస్తున్నారు.

### ఆ గుట్టకు అనుమతులు లేవు
### మైనింగ్ అధికారి నరేష్

జిల్లా కేంద్ర సమీపాన కలెక్టరేట్ కార్యాలయ ప్రాంతంలో బాంబులతో పేలుస్తూ గుట్టను త్రవ్వకాలు జరుపుతున్న సమాచారం మాకు తెలియదని, ఒకవేళ అదే జరిగితే ఆ గుట్టకు ప్రభుత్వం ద్వారా శాఖాపరమైన అనుమతులు లేవు. అక్రమ తవ్వకాలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి శాఖాపరమైన చర్యలతో పాటు కలెక్టర్‌కు నివేదిక ఇస్తాం.

# ఇష్టారాజ్యంగా ఆర్టీసీ టెండర్లు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు తీసుకున్న నిర్ణయం కనీస నిభందనలకు విరుద్ధంగా ఉండడంమే దీనికి కారణం మొత్తం 23 షాపులు ఆర్టీసీకి ఇక్కడ ఉన్నాయి అయితే మూడు షాపులకు సంబందించి ఎవరు టెండర్లో ముందుకు రాక పోవడంతో అవి కాలిగా ఉండగా ప్రస్తుతం 20షాపుల నిర్వహణ జరుగుతుంది దానిలో 5,10,14 నెంబర్లలు గల షాపులు అద్దె సక్రమంగా చెల్లించడంలేదు అనే విషయంలో టెర్మినెట్ చేసి జూలై నెలలో టెండర్లకు పిలిచారు మిగాత షాపులకు సంబందించి ఈఏడాది నవంబర్‌తో ముగుస్తుంది.కాని అర్టీసీ అధికారులు అత్యుత్సహం చూపించి ఆగస్టు 6న తోమ్మిది షాపులకు టెండర్లు నిర్వహించారు అదే కాంప్లెక్స్‌లో ఉన్నా ఐదు షాపులన టెండర్లలో ఉంచకుండా పక్కకు పెట్టి వారికి సంవత్సరం పోడిగింపు ఇచ్చారు ఇక్కడే అధికారుల తీరు వివాదంగా మారుతుంది కోంత మంది చెందిన షాపులను పోడిగించి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇతర షాపుల టెండర్లలో ఉంచడంపట్ల ఇప్పుడు నిర్వహకులు అభ్యంతరం తెలుపుతున్నారు ఏ ప్రాతిపధికన టెండర్లు పిలిచారు అనేది సృష్టత ఇవ్వాలని కోన్ని షాప్‌లకు ఎందుకు గడువు పెంచారు అనేది ఇక్కడ ప్రదానసమస్య పెంపుదల విషయంలో కూడా ఏటువంటి నోటీసులు నిర్వహకులకు ఇవ్వకపోవడం ఇక్కడ కోసమెరుపు.ఇప్పుడు ఉన్నా నిర్వహకులు అందరు పది సంవత్సారాల నుండి కాంప్లెక్స్ షాపులు నిర్వహించుకుంటున్నారు కారోనా సమయంలో బస్‌లు నడవని సమయంలో కూడా నిర్వహకుల వద్ద నుండి మూడురూపాయాల వడ్డీతో సైతం అద్దె వసూలు చేశారు ఇదే కాంప్లెక్స్‌లో ఉన్నా 12,15,16,17 షాప్‌లు గడువు ముగిసిన ఇంత వరకు ఈఎమ్‌డి సోమ్ములు సైతం చెల్లించలేదు నెల వ్యవదిలో చెల్లించాల్సిన సోమ్ములపట్ల కూడా అధికారులు ఉదాశీనత చూపి ఈ ఐదు సంవత్సరాల నుండి ఈఎమ్‌డి సుమారు ముప్పైఐదువేలు వారి వద్ద ఉండగా వారికి గడువు పెంచకపోగా ఎటువంటి నోటీసులు లిఖితపూర్వకంగా ఇవ్వకుండా టెండర్లు నిర్వహించడం పట్ల నిర్వహకులు అవేదన వక్తం చేస్తున్నారు టెండర్ల నిర్వహణ ఏకపక్షంగా నిర్వహించారు అని టెండర్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.మొత్తనికి అర్టీసీ టెండర్లు నిర్వహించిన తీరు అధికారులు చూపిన అత్యుత్సాహం వెరసి ఇటు షాప్‌నిర్వహకులకు ఇబ్బంది కలిగించడంతోపాటు ఇందులో కనీసం పాటించాల్సిన ఎటువంటి నిబందనలు పాటించటేదని సృష్టం అవుతుంది.ఇప్పటికైన ఉన్నాతాధికారులు జోక్యం చేసుకోని జరిగిన అవకతవకలపై విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాల్సిన అవసరం గురుతర భాద్యత వారిపై ఉంది.

# ఇండియన్ ఐ విజన్ హస్పటల్ ప్రారంభించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఇండియన్ ఐ విజన్ హస్పటల్ తీసుకువచ్చి నాణ్యమైన వైద్యాన్ని అందిండచం అభినందనీయమని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇండియన్ ఐ హస్పటల్ ఆపరేషన్ థియేటర్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... జమ్మికుంట పట్టణంలో ఈ ప్రాంత ప్రజల కోసం ఐ హస్పటల్ ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు పేద ప్రజలకు తోడ్పాటు అందించి వారికి వీలైనంత వైద్య సహాయం అందించాలన్నారు. ఈ రోజుల్లో చిన్న పిల్లల నుండి కంటి చూపు సమస్యలు



వస్తున్నాయని, కంటి ఆసుపత్రి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉండాలి తప్ప మరో విధంగా ఉండకూడదని అన్నారు. ఇండియన్ ఐ హస్పటల్ యాజమాన్యం ఈ ప్రాంత ప్రజల కోసం మేలు జరిగే విధంగా సహాయం చేస్తారని, విశ్వాసం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జిల్లా సహకార సంఘాల వైస్ చైర్మన్ పింగిళి రమేష్, సింగిల్ విండో చైర్మన్ సంపత్, మార్కెట్ వైస్ చైర్మన్ రాజ్‌కుమార్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, మద్ది లావణ్య, బిజిగిరి షరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి సదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావళి, సయ్యద్ సమీర్, బిజిగిరి షరీఫ్ దర్గా కమిటి అధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్, ఇండియన్ ఐ హస్పటల్ చైర్మన్ సయ్యద్ షాకీర్, టిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తులకు జరిమానా

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున పది మందికి 10వేల జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు అందుబాటులో కలిగి ఉండాలని, మద్యం తాగి ఎవరు వాహనాలు నడపకూడదని తెలిపారు.

## అటవీభూముల అక్రమణకు
## ప్రయత్నిస్తే చర్యలు తప్పవు

### -మెట్‌పల్లి అటవీ క్షేత్రాధికారి షౌకత్ ఆలీ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



అటవీ శాఖకు చెందిన భూములు చదును చేస్తే చట్టపరంగా కేసులు పెట్టడం జరుగుతుందని అని మెట్‌పల్లి అటవీ క్షేత్రాధికారి షౌకత్ ఆలీ తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ బీట్ శివారులో గల రంగరావుపేట బీట్ పరిధిలోని అటవీ భూములను కొందరు చదును చేస్తున్నారాని, భూముల అక్రమణకు గురవుతున్నాయని ఆత్మనగర్, రామలచ్చక్కపేట్ సర్పంచ్‌లు శ్రీనివాస్, నరేష్, ఆత్మకూర్ ఉపసర్పంచ్ శ్రీధర్‌లు అటవీశాఖ ఆధికారులకు ఫిర్యాదు చేయగా....శుక్రవారం మెట్‌పల్లి అటవీశాఖ క్షేత్రాధికారి షౌకత్ ఆలీ, ఉప క్షేత్రాధికారి హాఫీజుద్దిన్‌లు అటవీ భూములను సందర్శించారు. ఈ సందర్భంగా అటవీశాఖ క్షేత్రాధికారి మాట్లాడుతూ



గిరిజనులు డిసెంబర్ 13, 2005 సం.కు ముందు నుండి అటవీ భూములను ఇప్పటి వరకు సాగు చేస్తున్న వారికే పొడు భూముల కేటాయింపు ఉంటుందని, ప్రస్తుతం అటవీ భూములను ఎవరైనా చదును చేయడం చట్టవ్యతిరేకమైన విషయమన్నారు. రంగరావుపేట అటవీబీట్ పరిధిలోని కంపార్ట్‌మెంట్ నెంబర్ 611/13లో సుమారు 30ఎకరాల చదును చేసినట్లు గుర్తించామని, బాధ్యులపై కోర్టు ద్వారా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, చదును చేసిన భూమిని మా ఆధీనంలోకి తీసుకుని ప్లంటేషన్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అటవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరం

### - బ్రహ్మయ్య మోమోరియల్ పీపుల్స్ హాస్పిటల్‌లో..

ముస్తాబాద్, ప్రభాతవార్త :

బ్రహ్మయ్య మెమోరియల్ పీపుల్స్ హాస్పిటల్‌లో డాక్టర్ చింతోజు శంకర్ ఆధ్వర్యంలో ఈవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేర్ హైదరాబాద్, వరంగల్ వారు ఆదివారం రోజున 10.30 నుండి 3.30 వరకు నిర్వహించే సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరాన్ని సంతానం లేని దంపతులు వినియోగించుకోవాలని ఈవా ఐవీఫ్ సెంటర్ వారు కోరారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 8374849234, 9392944482 ఫోన్ నెంబర్లలో సంప్రదించ్చని, ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చింతోజు శంకర్, యంబీబీఎస్, డిజివో డాక్టర్ ఐశ్వర్య నూపుర్ ఇన్ ఫెర్టిలిటి స్పెషలిస్టు వైద్యుల కన్సల్టేషన్‌తో పాటు అవసరమైన పరీక్షలలో సిమెన్ ఎనాలిసిస్, త్రీడీ స్కానింగ్, వైరల్ మార్క్, ఉచితంగా చేయబడునని నిర్వాహకులు తెలిపారు.

## ఫెర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గల ఫెర్టిలైజర్ షాపులలో హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.సునిత ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా రాచపల్లి మహేంద్ర పురుగుల మందుల దుకాణంలో ఫెర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్‌లను తనిఖీలు చేయగా స్టాక్ రిజిస్టర్‌ను అప్‌డేట్ చేయకపోవడం అలాగే స్టాక్ వివరాలను సరిగా పొందుపరచక పోవడం లాంటివి గమనించిన వ్యవసాయ అధికారులు రికార్డులను ఖచ్చితంగా సరిగా నిర్వహించవలసిందిగా హెచ్చరించారు. అనంతరం సీతంపేట, సిరిసేడు పురుగుమందుల షాపులలో కూడా తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత, హుజురాబాద్ ఏవో సునిల్‌రెడ్డి, జమ్మికుంట ఏవో గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కమిటీ ఎన్నిక
## జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా శారద

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కమిటీని శుక్రవారం జగిత్యాలలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. జగిత్యాల జిల్లా అధ్యక్షురాలుగా గుగ్గిళ్ల శారద, కార్య దర్శిగా ఇందూరి సులోచన, కోశాదికారిగా ముత్యాల గౌతమి, ఉపాధ్యాక్షులుగా వెంకటాచారి,లక్ష్మి,సహాయ కార్య దర్శులుగా పద్మ,సరిత,భాగ్యలు ఎన్నికయ్యారని కార్యదర్శి సులోచన తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా వెంటరామ్‌నర్సయ్య

ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



భారతీయ రాష్ట్ర కమిటీ మండల పార్టీ అధ్యక్షునిగా మహాలక్ష్మీ వెంకటరామ్‌నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఓడీసీఎంఎస్ రామస్వామినాయక్ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావులు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం నియామకపు పత్రాన్ని అందించి కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, రాగంపేట సర్పంచ్ ఐలయ్య, రాజేశ్వర్‌రావు, అనిల్, విజయ్, సొంటి లక్ష్మణ్, ముద్దంగుల రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అక్రమంగా తరళిస్తున్న 52వేల విలువ గల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్సు పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని నాజీతండా గ్రామంలో చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం కొత్తగూడెం మండలంలోని పరిసర గ్రామాల నుండి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి వేరే చోట్ల అధిక ధరలకు రేషన్ బియ్యాన్ని అమ్ముతున్నారని తెలిసిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్ క ఫోర్సు అధికారులు పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి రాజు వంశీలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నట్లు ఖానాపురం ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## తిమ్మరాయినిపహాడ్ మాజీ సర్పంచ్ మృతి

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అనారోగ్యంతో ఓ గ్రామ మాజీ సర్పంచ్ మృతిచెందిన సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారు చంద్రుతండాలో నెలకొంది. తండాకు చెందిన గ్రామ మాజీ సర్పంచ్ బోడ ఈర్య కొంత కాలంగా అనారోగ్యానికి బాదపడుతున్నారన్నారు. వరంగల్‌లోని ఎంజిఎంలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి శుక్రవారం ఉదయం మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య కుమారులు, కుమార్తె ఉన్నారన్నారు. కాగా ఈర్య 2006లో కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేశాడన్నారు.

**మాజీ ఎమ్మెల్యే పరామర్శ....**

కాగా విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి గ్రామానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు జయరాజ్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సదయ్య, అమీనాబాద్ సర్పంచ్ సిద్దెన రమేష్, శ్రావణ్‌కుమార్, యార్నిస్, నిజామోద్దిన్, మోలోద్దిన్, మంద నరేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బాదిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*పర్వతగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మండలంలో కేంద్రంలో వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరామర్శించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి గుండెపోటుతు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సొసైటి ఛైర్మన్ నేరేటి వెంకన్న సోదరుడు సంపత్ కుమార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కా ంగ్రెస్ పార్టీ అద్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ మరణించిన కుటుంబాలకు పార్టీ తరుపున ఆదుకుంటామని భరోసా కల్పించారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్‌రావు, ఎంపిటిసి బొట్ల మహేంద్రకుమార్, పార్టీ అద్యక్షులు రామ్‌చందర్, సీనియర్ నాయకులు సునీల్‌రావు, సూరయ్య, కంటెం సుధాకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జి.సురేందర్‌రావు, ఎస్టీ సెల్ అద్యక్షులు లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*పర్వతగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*




సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రశాంతి అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్‌లో ప్రభుత్వ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా కోఆపరేటివ్ సభ్యులు మహమ్మద్ సర్వర్‌లు ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు, కార్యదర్శి సుమలత, ఏఎన్‌ఎం సుమలత, ఆశా వర్కర్లు పూలమ్మ, మంజుల, శ్రీలత, కారోబార్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, మల్టీ వర్కర్లు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన మందులు పంపిణి చేశారు.

## మంత్రి తలసాని యాదవ్‌ను కలిసిన టీఎంపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

*రాయపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



రాయపర్తి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారే వెంకటేష్ మాదిగ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పవు సందర్ధక, సినిమాటో గ్రాఫిశాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య నాయకులు, మాదిరే నర్సింగరావు, ఎర్రెళ్ల వెంకటేష్, తుమ్మలగూడెం మాచాగిరి, తలారి నారాయణ, కొలపూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శుద్ద జలం... శుద్ద అబద్దం

**-పేదలకు మినరల్ వాటర్...**

**అంతా మోసం**

**-పట్టణంలో పుట్టగొడుగుల్లా మినరల్ వాటర్‌ప్లాంట్‌లు**

**- నిబంధనలు పాటించని యజమానులు**

**- పట్టించుకోని అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త*

పరకాల పట్టణంలో రోజు రోజుకు పుట్టగొడుగుల్లా మినరల్ వాటర్ ప్లాంట్‌లు వేలుస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా వాటర్ ప్లాంట్‌ల నిర్వాహకులు యథేచ్ఛగా నీటి పేరుతో దోపిడీ చేస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాన్ని ఆసరాగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్మినట్లు సాధారణ నీటిని మినరల్ వాటర్‌గా ప్రజల వద్ద నుంచి పైసలను దండుకుంటున్నారు. పట్టణంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా దోపిడి సాగుతుంది. అమాయక ప్రజలుమాత్రం జబ్బుల బారినపడి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అవస్థలు పడుతున్నారు. కళ్లెదుటే అంతా జరుగుతున్న సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పరకాల పట్టణంలో విపరీతంగా వాటర్ ప్లాంట్‌లు వెలుస్తున్నాయి.



వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు బ్యూరో ఆఫ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలు ప్రకారం లైసెన్స్‌లు కలిగి ఉండాలి. బీఐఎస్ లైసెన్స్‌తో ఉన్న వాటర్ ప్లాంటు పట్టణంలో ఒకటో రెండో మాత్రమే ఉన్నాయి. నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు అయిన వాటర్ ప్లాంట్‌లు పట్టణంలో ముప్పైకి పైగా నీటిని విక్రయిస్తున్నాయి. పట్టణంలోని చిరువ్యాపారులు, హోటళ్లు ఎక్కువగా మినరల్ వాటర్‌లను వినియోగిస్తున్నాయి. మధ్య తరగతికి దిగువగా ఉన్న వర్గాలు సైతం మినరల్ వాటర్ క్యాన్‌లు కొనడంతో నీటి వ్యాపారం అధికమైంది. ఫలితంగా నిబంధనలు పక్కనపెట్టి యజమానులు సంపాదనే ద్యేయంగా వ్యవమరిస్తున్నారు. బిఐఎస్ లైసెన్సులు లేని వాటర్ ప్లాంట్లపై ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో శుద్ద జలం... శుద్ద అబ్దం పేరిట యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పురపాలక సంఘం, ఫుడ్ కంట్రోలర్, బీగట్ మెట్రాలజీ, రెవిన్యూ శాఖలు వాటర్ ప్లాంట్లపై నియంత్రణ కలిగి ఉంటాయి. అనాధికార మినరల్ వాటర్ ప్లాంట్లను నియంత్రించాల్సిన ఈ శాఖలేవి ప్లాంట్‌ల వైపు కన్నెత్తి చూడటం లేదు. ఆయా శాఖల్లోని కొందరు అధికారులు కాసులను కక్కుర్తి పడటంతో ప్రజారోగ్య నిర్లక్ష్యానికి గురవుతుంది.

**వాటర్ క్యాన్‌లలో ఫంగస్....**

మినరల్ వాటర్ క్యాన్‌లలో ఫంగస్ కళ్లకు కొట్టచ్చినట్లు కనిస్తుంటుంది. క్యాన్‌ల అంచున ఆకుపచ్చని పాచిని చూస్తే గుబులు రేపుతుంది. క్యాన్‌లు సైతం శుభ్రం చేయకుండా ప్లాంట్ల యజమానులు ప్రజలు ఆరోగ్యంతో ఆటలాడు కుంటున్నారు. బీఎస్ఐ ప్రమాణాలు కలిగిన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ఖర్చు తడిచి మోపెడవుతుంది. ఇది భావించిన కొందరు వ్యాపారులు మామూలు వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసుకొని మినరల్ వాటర్ ప్లాంట్‌లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రతి లీటర్ నీటిలో 75 మిల్లీ గ్రాముల క్యాల్షియం ఉండాలి. మెగ్నీషియం 38 గ్రాములు, ఐరన్ 0.1 మిల్లీ గ్రాములు ఉండాలి. లీటరు నీటిలో ఫ్లోరైడ్ మోతాదు 1 మిల్లీ గ్రాము మించరాదు. కానీ మినరల్ వాటర్ పేరుతో తాగే నీటిలో పైన చెప్పినవేమి త్రాగు ప్రమాణాల్లో కనిపించవు. నిబంధనల ప్రకారం నీటిని నింపే క్యాన్‌లు పాలిఅధిబిన్, పాలివినైట్ క్లోరైడ్లతో తయారీ అయిన వాటిని వినియోగించాలి. వాటి దర ఎక్కువగా ఉన్న కారణంతో ప్లాంట్‌లలో నాసీరకం ప్లాస్టిక్ క్యాన్లను ఉపయోగిస్తున్నారు.

**రోగాల బారిన జనం...**

నిబంధనలు పాటించని మినరల్ వాటర్ ప్లాంట్‌ల నీటిని తాగితే వివిధ రోగాలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మోకాళ్లతో నొప్పులు, ఎముకల అరుగడం, అలర్జీ తదితర వ్యాధులు సంభవిస్తాయంటున్నారు. త్రాగునీటిని శుద్ధి చేయకపోవడమే పలు రోగాలకు కారణమంటున్నారు. ఇకనైనా అధికారులు ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిన ఉంది.

# తాళ్లపెల్లి నర్సయ్య మృతిచెందడం చాలా బాదాకరం

*రాయపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అద్యక్షుడు, ఉద్యమ నాయకుడు తాళ్లపెల్లి నర్సయ్య మృతిచెందడం చాలా బాదాకరమని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మోరిపిరాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి నర్సయ్య, ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తెరాసా మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, టిఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, భూక్య జగన్, అనీరెడ్డి, యాకుబ్‌రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో టిఆర్ఎస్ విజయం కాయం

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం కాయమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం వెల్మకన్నే, చెల్మెడ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతును రాజును చేయాలనే సంకల్పంతో సీఎం కేసిఆర్ ఉచితంగా ఇరవై నాలుగు గంటల కరెంట్ రైతుబంధు, రైతు బీమా సకాలంలో ఎరువులు పంపిణీ సాగునీరు అందిస్తే రైతుల కళ్లలో ఆనందం నింపుతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం లక్ష్యంతోనే సీఎం కేసిఆర్ పాలన సాగుతోందన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ప్రజలందరు విశ్వసిస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు పొందినవారే ఉన్నారని, కేసిఆర్‌ని తమ పెద్ద కొడుకుగా ప్రజలందరూ భావిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు పొందినవారే ఉన్నారని, కేసిఆర్‌ని తమ పెద్ద కొడుకుగా ప్రజలందరు భావిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన టిఆర్ఎస్ పార్టీ గెలిపిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పేదల సంక్షేమం జరుగుతుందన్నారు. మునుగోడు ప్రజలందరు టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మైజార్టీతో గెలిపించాలని కోరారు.

# కేయూలో విద్యార్థుల నిరసన

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్శిటీ రిజిస్ట్రార్ చాంబర్‌లో ప్లేట్లతో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ యూనివర్శిటీ రీ ఓపెన్‌చేసి నాలుగురోజులు గడుస్తునాన మెస్ ఓపెన్ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. యూనివర్శిటీలో చదువుకోసం వచ్చిన విద్యార్థులను తిండికోసం కొట్లాడే స్థితికి యూనివర్శిటీ యాజమాన్యం తీసుకొచ్చిందన్నారు. స్వయంగా యూనివర్శిటీ రిజిస్ట్రార్ మెస్‌ఓపెన్ చేయాలని స్కాలర్‌షిప్ పొందే విద్యార్థులకు ఫ్రీగా రెన్యువల్ చేయాలని చెప్పినప్పటికీ హాస్టల్ డైరెక్టర్ రిజిస్ట్రార్ ఆదేశాలను బేఖాతరు చేస్తుంటే ఇంకా ఎందుకు డైరెక్టర్‌ని ఆపదవిలో ఉంచుతున్నారో యాజమాన్యం చెప్పాలన్నారు. పై సమస్యలపై స్పందించిన రిజిస్ట్రార్ ఆచార్య వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ ఈరోజు సాయంత్రం మెస్‌లు ఓపెన్ చేస్తామని స్కాలం ర్షిప్ పొందే విద్యార్థులు దగ్గరి నుంచి ఎలాంటి రుసుము లేకుండా రెన్యువల్ చేస్తానని స్కాలర్షిప్పులు రాని విద్యార్థులు 40శాతం కట్టాలన్నారు. ప్రిన్సిపల్ ఆఫీసులో అడ్మిషన్స్ రెన్యువల్ తేదీ పొడిగిస్తామని దానికి వసూలు చేసే రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో లేకుంటే పూర్తిగా రద్దుచేస్తామని చెల్లించిన విద్యార్థులకు ఫీజు తిరిగి చెల్లిస్తామన్నారు. రిజిస్ట్రార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్రనాయకులు చెట్ల సతీష్, పున్నం వేణు, ప్రశాంత్, సాయివర్ధన్, వినయ్, నరేష్, మనోజ్ లక్ష్మణ్, రవి పాల్గొన్నారు.



# ఉద్యమకారులను గుర్తించే పార్టీ టీఆర్ఎస్

## ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి

*కొత్తగూడ అక్టోబర్ 14 ప్రభాతవార్త*

ఉద్యమకారులను ఎల్లప్పుడు గుర్తిండే విదంగా టీఆర్ఎస్ పార్టీ చేస్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడీసీఎంఎస్ వైస్‌దచైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా గోవిందనాయక్ ను ఎన్నికైన సందర్భంగా శుక్రవారం శ్రీనివాస్‌రెడ్డితోపాటు కొత్తగూడ, గంగారం మండలాల టీఆర్ఎస్ నాయకులు వెళ్లి అయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనమాట్లాడుతూ తెలంగాణ మళిదశ ఉద్యమ సమయంలో ఉద్యమ సాధనకోసం తన ఉపాధ్యాయ వృత్తిని త్యాగం చేసి మరియు తన ఆటపాటలతో ఆలరించి పార్టీ కోసం నిరంతరం కృషిచేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన గోవింద్‌నాయక్ ను ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా నియమించినందుకు కొత్తగూడ మరియు గంగారం మండలాల ప్రజలు ఉద్యమనాయకున్ని గుర్తించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ములుగు జిల్లా ఇన్చార్జీ మంత్రి సత్యవతిరాథోడ్, పంచాయితీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌డ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా జడ్పీచైర్మన్ నియోజకవర్గ ఇంచార్జీ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ కృషి ఫలితంగా ఉద్యమకారులకు తగిన గుర్తింపు వస్తూ ములుగు నియోజక అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు, గంగారం మండల అధ్యక్షులు ఇర్ప సూరయ్య, అధికారప్రతినిధి బానోతు జవహర్‌లాల్‌నెహ్రూ, ప్రధానకార్యదర్శి ఇస్లవత్ బాలక్రిష్ణ, సాధిరెడ్డిపల్లి ఎంపీటీసీ స్వప్నలింగన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే ఆర్‌టీసి
## డిపో మేనేజర్ బాబునాయక్

*కొత్తగూడ అక్టోబర్ 14 ప్రభాతవార్త*




ప్రజల వద్దకే ఆర్‌టీసి బస్సులు అందుబాటులో ఉంటాయని నర్సంపేట డిపో మేనేజర్ బాబునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేలుబెల్లి గ్రామంలో ప్రజల వద్దకు ఆర్‌టీసి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఆర్‌టీసి పనిచేస్తుందని తెలిపారు. ఆర్‌టీసి బలోపేతం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క ప్రయాణికులు ఆర్‌టీసి బస్సులోనే ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మిసురేందర్, ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి, ఉపసర్పంచ్ ఉల్లెంగుల సురేష్, ఆర్‌టీసి సిబ్బంది బాబు, నరేందర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# భీం ఆశయాలను కొనసాగిదాం

## ఘనంగా కొమురంభీం 82వ వర్ధంతి

*కొత్తగూడ అక్టోబర్ 14 ప్రభాతవార్త*



కొమురం భీం 82వ వర్ధంతి వేడుకలను కొత్తగూడ, గంగారం మండలాల ఆదివాసీలు గాంధీనగర్ గ్రామం వద్దనుండి డోలువాయిద్యాలతో ఆదివాసీ నృత్యప్రదర్శనలతో ఆదివాసీ మహిళలు, ఉద్యోగ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబెద్కర్, బియ్యాల జనార్ధన్ విగ్రహాలకు పూలమాలవేశారు. అనంతరం కొమురం భీం విగ్రహం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ జల్..జంగిల్..జమీన్ అనే పోరాట కొమురంభీం పోరాటం భారతదేశంలోనే దాదాపు 200 సంవత్సరాలలో జరిగే ఆదివాసీ పోరాటల్లో కొమురంభీం పోరాటం చారిత్రకమైన పోరాటం అన్నారు. భారతరాజ్యాంగంలోనే 5వ షెడ్యూల్ 6వ షెడ్యూల్ భూ బదలాయింపు ఏర్పాటుచేయడం జరిగందని అన్నారు.




# 20న వల్లంపట్ల కల పురస్కారాలు 2022

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14, ప్రభాతవార్త:*



ప్రముఖ కవి రచయిత, కళాకారులు డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు 67వ జన్మదినం సందర్భంగా ఈనెల 20వ తేదీన వల్లంపట్ల ఆర్ట్స్ రాష్ట్రస్థాయి కళపురస్కారాలు-2022 అందచేయనున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో కళపురస్కారాలు ఆహ్వానపత్రికను బన్న ఐలయ్య విడుదల చేశారు. ఈసందర్భంగా పలువురు గాయకులు, కళాకారులకు స్మారక అవార్డులను అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో సాయంత్రం 6గంటలకు నిర్వహించబడుతుందని, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రతన్‌సింగ్ ఠాకూర్, పెండ్యాల బ్రహ్మయ్య, మేకలసూరయ్య, కళాశాల సహాయక రిజిస్టర్ కిష్టయ్య, డాక్టర్ సదాశివ, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిర్ర రాజు పాల్గొన్నారు.

# 20క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

*శాయంపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

శాయంపేట పోలీసులు పెట్రోలింగ్ నిమిత్తం పీఎస్ నుంచి బయలుదేరి వివిధగ్రామాల్లో పెట్రోలింగ్ చేసుకుంటూ కాట్రపల్లి గ్రామ సెంటర్ వద్దకు వెళ్లగా టీఎస్ 04 యుఏ 7503నంబర్ గల టాటా ఏసీ వాహనంలో వాంకుడోతు చరణ్‌సింగ్, కాట్రపల్లి గ్రామానికిచెందిన చిలుకల శ్రీను, ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులు కలిసి 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా వారిని పట్టుకుని పీడీఎస్ బియ్యం, వాహనాన్ని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించగా ఎస్ఐ వీరభద్రరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దూరవిద్య డిగ్రీ పరీక్షలో 14మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

కేయూ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 14మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ. నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# 49000 సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

*కొత్తగూడ అక్టోబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని పొగుళ్ళపల్లి గ్రామపంచాయితీలోని బోరింగ్ తండాకు చెందిన భూక్య కళ్యాణి కుటుంబానికి రూ. 49000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక సర్పంచ్ మంగమ్మరవి అధ్యక్షతన ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు, మండల అధికారప్రతినిధి నెహ్రూ, ఎంపీటీసీ సదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలకొమురు, వార్డుమెంబర్లు భూక్య పూల్‌సింగ్, సతీష్, కోఆప్షన్ నెంబర్ నాగేశ్వర్‌రావు, గ్రామపెద్దలు మల్లయ్య, వీరన్న, సాయిలు, బుచ్చిరాములు, వెంకన్న, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు సాంకేతికపై పట్టు సాధించాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



విద్యార్థులు సంకేతిక పరిజ్ఞానంపై మరింత పట్టుసాధించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని జయముఖి కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి అన్నారు. స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలాక్ట్రానిక్స్ అండ్ ఎటక్ట్రికల్ ఇంజనీరింగ్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అలసత్వం వీడి ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఐఇఇఇ యొక్క ప్రాధాన్యత, పరిశోధన, నూతన ఆవిష్కరణ వంటి పలు అంశాలపైన అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఈ విభాగంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్ పొంది ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లవచ్చన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, లోకనాథరావు, అకాడమిక్ డీన్ ఎండి.హమీద్‌పాషా, డాక్టర్ సంధ్యారాణి, డి.రజినికుమార్, జవహార్, మస్తాన్ పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ కాలనీలో అన్నదానం

**చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్(నెంబర్‌వన్) కాలనీలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కృష్ణచైతన్య యువ సైన్యం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. స్థానిక ఎస్ఐ తోట మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. అలాగే యువనాయకుడు కృష్ణచైతన్య సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కాలనీలో పేదలకు ఇలాంటి అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇందులో ఎస్సీసెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, యూత్ అధ్యక్షుడు జంగిలి కిరణ్, మందుల సాగర్, భారపాక నవీన్, ఆకులపల్లి సుదర్శన్, పసునూరి యాకుబ్, పైస సారంగం తదితరులు పాల్గొన్నారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్. వైస్ ఎంపిపి క ంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇందులో జడ్పికోఆప్షన్ ఎండి.రఫి, జున్నుతుల రాంరెడ్డి, కందగట్ల సాంబయ్య, కుసుమ నరేందర్, పరకాల కొమురయ్య, ఎడ్ల మల్లయ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆర్వో ఎఫ్ఆర్ సర్వే

**నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



మండలంలోని మూడుచెక్కలపల్లి గోవిందాపూర్, కొండాపూర్ ఆసరవెల్లి గ్రామాల్లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమంఓల భాగంగా ఫారెస్టు అధికారులచే ఆర్వోఎఫ్ఆర్ సర్వే కొనసాగింది. ఆయా గ్రామాల సర్పంచ్ల అద్యక్షతన ఈ సర్వే నిర్వహించగా ఫారెస్టు అధికారులు పోడు రైతులు ఎన్ని సంవత్సరాలుగా ఈ బూపములను పోడు చేసుకుంటున్నారో రైతులను అడిగి తెలుసుకోవడంతో పాటు పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్‌కు కాల్వ కట్ట రోడ్డు అనుమతి లేదు

### - కట్టను ఉపయోగిస్తే చర్యలు తప్పవు

### -ఐబి డీఈ రాంప్రసాద్

**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేస్తున్న వెంచర్లకు నీటి పారుదల శాఖ ఆదీనంలో ఉన్న కాల్వ కట్టలను ఉపయోగించే అనుమతి లేదని నీటి పారుదల శాఖ డీఈ రాంప్రసాద్ తెలిపారు. పట్టణంలోని అంగడి ఏరియా పటేల్‌నగర్‌లో ముంపు ప్రాంతంలో ఓ రియల్ ఎస్టేట్ గ్యాంగ్ సుమారు రెండు ఎకరాలలో వెంచర్‌ను ప్రారంభించిందని ఇట్టి వెంచర్‌కు పోవడానికి కాల్వ కట్టను ఉపయోగించడానికి తమ దగ్గర ఎవరు అనుమతులు తీసుకోలేదన్నారు. తమ శాఖ వెంచర్ అవసరాలకు ఆయకట్టు రోడ్డు ఉపయోగించడానికి ఎట్టి పరిస్థితుల్లో ఎల్‌వోసి ఇచ్చేది లేదని గతంలో కూడా కొంత మంది కాల్వకట్టపై నిర్మాణాలు చేస్తే కూల్చివేశామన్నారు. పటేల్‌నగర్ పక్క కొత్త వెంచర్‌కు తాము ఎల్‌ఓసి ఇవ్వలేదని 41 ఫీట్లు ఉండాల్సిన కాల్ల కట్ట రోడ్డును ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇదిలా ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమకిష్టం వచ్చిన ప్రాంతంలో వెంచర్లు చేసి అమాయకులను మోసం చేస్తున్నారు. ఎన్‌టిఆర్ నగర్‌లో వెలిసిన వెంచర్ లోతట్టు ప్రాంతమైనందున రాభోయే రోజుల్లో ఈ ప్రాంతానికి ముంపు ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. వెంచర్లో ఫ్లాట్లు కొనే వారు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. కాల్వలు, వాగుల పక్కన ముంపు ప్రాంతాల్లో ఎప్పటికైనా ముంపు ఉండే పరిస్థితి ఉన్నందున ఫ్లాట్లు కొనుగోలు చేసే వారు ముందు జాగ్రత్తగా ఆలోచన చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే మున్సిపల్ అదికారులు అడ్డగోలు అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని పలువురు భావిస్తున్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వెంచర్లకు అనుమతులు ఇవ్వాలే తప్పా అటు పాలకవర్గం అటు అధికారుల సమన్వయ లోపం వల్ల ఎక్కడ పడితే అక్కడ వెంచర్లకు అనుమతులు ఇవ్వడం సరికాదని ఆరోపణలు వస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**




గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడాలని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి హైస్కూల్‌కు దిడ్డి అనిల్‌కుమార్ పాఠశాలకు రూపాయలు 10వేల విలువ చేసే స్మార్ట్ టీవీని బహూకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు టీవీని అందజేయడం చాలా గొప్పదన్నారు. ప్రతి విద్యార్థి టీవీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీవీ ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణా సైకర్యం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరచారి, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, పాటశాల చైర్మన్ హన్మకొండ రామనాథం, ఉపాధ్యాయులు సారయ్య, సుశీల, రఘు, కౌర్ వెంకటేశ్వర్లు, పద్మశ్రీ, ఈదుల వీరస్వామి, తదితరులు ఉన్నారు.

## పట్టణ ప్రగతి నిధులు దుర్వినియోగం

**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవర్తా**



నర్సంపేట మినీ స్టేడియం, కుమ్మరికుంట పార్క్ గ్రౌండ్ పనుల్లో నిధుల్లో దుర్వినియోగం జరిగాయని బత్తిని రాజేందర్ అన్నారు. నర్సంపేట మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసి విచారణ జరపాలని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ మల్లంపల్లి రోడ్డు వల్లబ్‌నగర్ కాలనీలోని మినీ స్టేడియానికి గతంలో పట్టణ ప్రగతి క్రింద రూ.5లక్షల నిధులను కేటాయించడం జరిగిందని అదేవిధంగా మహబూబాబాద్ రోడ్డులోని కుమ్మరికుంట పార్క్ గ్రౌండ్ పనులకు రూ.5లక్షల నిధులను పట్టణ ప్రగతి కింద నిధులు కేటాయించగా మినీ స్టేడియం, కుమ్మరికుంట పార్క్ గ్రౌండ్ పనులను కలిపి రూ.10లక్షలకు కేటాయిస్తే అందులో సుమారు రెండు లక్షల రూపాయలు మాత్రమే నిధులు ఖర్చు చేయడం జరిగిందని మిగిలిన ఎనిమిది లక్షల రూపాయలు దుర్వినియోగానికి గురయ్యాయని నిధులు దుర్వినియోగం జరిగే అని చెప్పడానికి అక్కడ జరిగిన పనులే దానికి నిదర్శనం అని పనులు చేపట్టిన కాంట్రాక్ట్, ఏఈ, గార్ల మీద విచారణ జరిపి చర్యలు చేపట్టాలని అదేవిధంగా పట్టణంలో మిషన్ భగీరథ పనులను సకాలంలో పూర్తి చేయక ఏఈ అజాగ్రత్త వలనే రోడ్డు గుంతలమాయమై ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొవడం జరుగుతుందని ఏఈ, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్తినేని వెంకన్న, 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాదాసి రవి, ఓబీసీ నర్సంపేట పట్టణ అద్యక్షులు ఓర్సు సాంబయ్య, ఓబీసీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాస్, పిన్నింటి కిరణ కుమార్‌రెడ్డి, వేల్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలల అక్రమ రవాణాను నిర్మూలించాలి

**నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



బాలల అక్రమ రవాణాను ప్రతి ఒక్కరు నిర్మూళించాలని ప్రధానోపాధ్యాయులు గుడికందులు రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ మోడల్ ఉన్నత పాఠశాల(బొందబడి)లో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి సహకారంతో మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపైన బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ, బాలల అక్రమ రవాణా అనేది చాలా హేయమైన, క్రూరమైన చర్య అని దీనిని సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించి దీని నిర్మూలన కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆడపిల్లలు, మహిళలు ఈ యొక్క అక్రమ రవాణాకు ఎక్కువ గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు, మహిళలు అపరిచిత వ్యక్తుల మాయ మాటలకు, ఆకర్షనీయమైన మాయ మాటలకు, ప్రలోబాలకులోను కాకుండా నిరంతరం అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు కూచన శ్రీనివాసరావు, ఏ.రమాదేవి, పి.శ్యామ్, ప్రసాద్, ఏ.రవీందర్, కుమారస్వామి, మురళి, సురేందర్, ఉమాదేవి, సుజాత, రమ, శ్రీలత, బాలికలు పాల్గొన్నారు.

## సుస్థిర సేద్యంతో అధిక దిగుబడులు

**దుగ్గొండి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**





రైతులు సుస్థిర వ్యవసాయంతో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రిటైర్డ్ ఏడీఏ సారంగపాణి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, గోపాలపురం గ్రామాల్లో డిప్లమా అగ్రికల్చరల్ ఎక్స్‌సెన్షన్ సర్వీసెస్ ఇన్‌పుట్ 40మంది డీలర్ ్స దేశీ కోర్సులలో భాగంగా ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న మాగంటి భారతి మాగంటి బాలకిషన్ క్షేత్రీయ సందర్శన నిర్వహించారు. రైతు రామకృష్ణ ఆయిల్ పామ్ సాగు గురించి వివరించారు. వరంగల్ రైతు శిక్షణ కేంద్రం నుండి శిక్షణ పొందుతూ సందర్శించారు. ఆయిల్ ఫామ్ మొక్కలను ఎలా పెంచుతున్నారు. లాభాల గుర్చి వివరించారు. జాయిన్ ఇరిగేషన్, డిప్‌ఇరిగేషన్ స్టింక్లర్ల గురించి రాజమౌళి వివరించారు. డ్రిప్‌తో వ్యవసాయం సాగు చేస్తే విద్యాత్ ఆదా నీరు, పెట్టుబడి తక్కువ శ్రమ తక్కువ అవుతుందన్నారు. మల్లికార్జున్ గుప్తా సాగు చేస్తున్న ఫామ్‌ను సందర్శించారు. ఎలా అభివృద్ధి చేశారో వివరించారు. ఫామ్‌లో చేపలు పెంచే విధానం నాటు కోల్లు గొర్లను పెంచడం వల్ల కలిగే లాభాలను గురించి వివరించారు. వాటర్ హార్వేస్టింగ్ స్ట్రక్చర్ చెక్ డ్యామ్ ఫామ్‌ఫండ్లు యూకలిప్టస్ సుబాబున్ మొక్కల గురించి అవగాహన పరిచారు. పాడిగేదెలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వేణుకుమార్, శ్రీనివాస్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల లైబ్రరీకి పుస్తకాలు అందజేత

### తండ్రి స్మారకార్థం అందించిన సూరయ్య పంతులు

*వెంకటాపూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

రిటైర్డు టీచర్ దుర్గం సూరయ్య పంతులు తన తండ్రి దుర్గం మల్లయ్య స్మారకార్థం వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాల గ్రంథాలయానికి 25 పుస్తకాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు గ్రంథాలయానికి పుస్తకాలు ఇవ్వాలని గత వారం రోజుల క్రితం కోరగా ఆయన స్పందించి శుక్రవారం అందజేశారు. గతంలో పాఠశాలకు తాను స్వయంగా రచించిన రామప్ప చరిత్ర ఇంగ్లీషు ఎడిషన్ పుస్తకం, ఇంగ్లీషు గ్రామర్ పుస తకాలను అందించారు. ఈ సందర్భంగా సూరయ్య పంతులు మాట్లాడుతూ తాను విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. గ్రంథాలయం పుస్తకాలను వినియోగించుకొని తెలుగు, ఇంగ్లీషు కథల పుస్తకాలను చదివి భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్య క్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. పాఠశాలకు సంబంధించి గాని విద్యార్థులకు సంబంధించి ఎలాంటి అవసరం ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యా యులు అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపెల్లి జమున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీవేట వెంకటేశ్వర స్వామికి శ్రీచక్రస్నానం

## -పుష్పయాగం పన్నేండు సేవలతో ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*

గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపాన సాక్షాత్తు తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వేటమార్గాన వచ్చి వెలసి కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామికి శ్రీసుదర్శన చక్రస్నానం వేదపండితులు రామాయణం రామాచార్యులు, అర్చకబృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో భాగంగా ముగింపు రోజైన శుక్రవారం ఆలయంలో శ్రీదేవి, భూదేవి, స్వామివారికి అభిషేకాలు జరిపించి, పట్టువస్త్రాలు, పూలతో ఘనంగా అలంకరించారు. ఉదయం 8.05గంటలకు దోపు ఉత్సవం, 10గంటలకు శ్రీచక్రస్నానం, రాత్రి 7గం.లకు నాగబలి, పుష్పయాగం, దేవతోద్వాసనము, ద్వాదాశ రాధనలు, ద్వాదశసేవలు, ద్వజారోహణము, మూకబలి కార్యక్రమాలలో దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, మర్రిగూడెం సర్పంచ్ భూక్య బుజ్జి, ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిద రాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, పాల్గొని పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి పారువేటకు వెళ్ళిన శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారు జంతువును వదించగా తెల్లవారు జామున నిత్యంహోమ పూజలు అందుకున్న స్వామివారిని వంశపారంపర్య అర్చకులు రామాయణం శేషుస్వామి, మధుస్వామి, రాముస్వామి, యాదగిరి స్వామి, సనత్‌కుమారాచార్యులు, శ్రీనివాసమూర్తి, యాజ్ఞీకులు వెంకటాచార్యులు, సాయిఫణీంద్ర వేదమంత్రోత్స రణాలు, సన్నాయి, మేళాతాళాల నడుమ శ్రీదేవి, భూదేవి, శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలోని కోనేటిలో దోపోత్సవం (దొంగలదోపిడి) కార్యక్రమాన్ని భక్తుల, ప్రముఖుల నడుమ భక్తిగా జరిపించారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న ద్వజస్థంబం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించి, తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని ఆలయప్రవేశం చేయించడం ఆనవాయితీ. స్వామివారికి ప్రీతిప్రాప్తుడైన భక్తుడు స్వామివారి కార్యం కోసం చౌర్యం చేసి మొక్కులు చెల్లించుకున్న విధానంను బ్రహ్మోత్సవాలలో చివరి ఉత్సవం దోపోత్సవం దృశ్యమాలికగా దర్శనమిచ్చాయి. భూలోకానికి విచ్చేసిన బ్రహ్మాది దేవతలను మద్యాహ్నం దేవాలయ ద్వజస్తంభం వద్ద వేదపండితులు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించి అతిలోకానికి సాగనంపడంతో బ్రహ్మోత్సవాలు సంపూర ్ణంగా ముగుస్తాయని, వారం రోజుల పాటు నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలు ఇక్కడికి విచ్చేసి పూజలు అందుకుంటారని, స్వామివారి భక్తుల అచంచల విశ్వాసమని అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల అనంతరం స్వామివారు మూడురోజుల పాటు అమ్మపాలెంలో నిదురచేసి తిరిగి గార్ల ఆలయానికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించిన పోలీస్‌శాఖ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కమిటిసభ్యులు, ప్రముఖులు, పెద్దలు, భక్తులు, ప్రజలకు ఆలయ నిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయకమిటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ హైదరాబాద్ రాష్ట్ర సంప్రదాయ కార్యదర్శి తాడూరి వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాద్యక్షులు రఘువెంకట రామస్వామి, వరంగల్ జిల్లా అద్యక్షులు దాస్యం రంగనాదస్వామి, బంధుకుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆలయకమిటి సభ్యులు, అర్చకులు, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రముఖులు, తదితరులున్నారు.





# ములుగు వార్త

## గర్భస్థ నిర్ధారణ చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

*మహబూబాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

జిల్లాలో గర్భస్థ నిర్ధారణ చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు.



శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆడ, మగ సెక్స్ నిష్పత్తిలో భారీగా వ్యత్యాసం ఉందని దీనికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అనుమతి, అర్హత లేకుండా అనధికారికంగా ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతూ స్కానింగ్ సెంటర్ల బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులను సీజ్‌చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్, డిప్యూటీ వైద్యాధికారి అంబరీష, డా॥ మురళీ, ప్రోగ్రామ్ అధికారి డా॥ రాజేందర్, పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

నూతనంగా తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేయడం వాటి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామ శివారు ఇస్లావత్ తండ గ్రామ పంచాయితీలో ఎంపీటీసీ సభ్యులు తోట యాకాంబ్రం నిధుల నుండి మంజూరైన సైడు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా గ్రామ పంచాయితీగా ఏర్పడిన తండాని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి తోట యాకాంబ్రం, వార్డు సభ్యులు బానోత్ శ్రీను, ఇస్లావత్ మంగమ్మ, బానోత్ భాస్కర్ నాయక్, గుగులోతు వెంకన్న, ఇస్లావత్ వీరన్న, ఇస్లావత్ బాలు, పంచాయితీ కార్యదర్శి ఎస్. వీరన్న, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 ఎగ్జామ్ రాసే అభ్యర్థులు ముందురోజే పరీక్షకేంద్రాలను సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రూప్-1 పరీక్షలు రాసే అభ్యర్థులకు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ముందురోజే సందర్శించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకేపేరుతో 3పరీక్షా కేంద్రాలు ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగా పరిశీలించి కేంద్రాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోని వారు వెంటనే వెబ్‌సైట్ నుంచి సత్వరమే ఏ4 పేపర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. కలర్ ప్రింట్ తీసుకుంటే మంచిదని కలెక్టర్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

హాల్‌టికెట్‌పైన ఫోటో రాని అభ్యర్థులు మూడుపాస్ పోటోసైజ్ ఫోటోలపై గెజిటెడ్ అధికారిచే సంతకం చేయించుకుని పరీక్షా కేంద్రానికి రావాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో 14కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో 11ప్రైవేటు, మూడు ప్రభుత్వ కాలేజీలలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిల్లాలో 3410మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షలకు హాజరుకానున్నారు. సీసీకెమెరాలు ఏర్పాటుతోపాటు బయోమెట్రిక్ విధానాన్ని సైతం ఏర్పాటు చేసామని అలాగే మంచినీరు, మరుగుదొడ్లు, వైద్యశిబిరం ఇతరత్ర మౌలిక వసతులను కల్పిస్తున్నామని, పరీక్షాకేంద్రాల సమీపంలో 114సెక్షన్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రంలో సుమారుగా 240మంది అభ్యర్థులను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ తరుణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. టీఎస్‌పీఎస్‌సీ నిబంధనలను అభ్యర్థులు తూచ తప్పక పాటించాల్సి ఉంటుందని, పరీక్షలను పర్యవేక్షించేందుకు చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్, అధికారులు, ఇన్విజిలేటర్లను, కోఆర్డినేటర్లను ఇప్పటికే నియమించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంటల వరకు జరుగనున్నందున అభ్యర్థులను 2గంటల ముందునుంచే అంటే 8గంటల నుంచే ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతిస్తారని, ఉదయం 10.15గంటల తరువాత అభ్యర్థులను ఎగ్జామ్స్ సెంటర్‌లోకి అనుమతించబోమన్నారు. ఒక్కసారి గేటు మూస్తే పరీక్షలు ముగిసే వరకు తెరిచేది లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులను హాల్‌టికెట్ ఉంటేనే పరీక్షా కే ంద్రంలోకి అనుమతి ఇస్తారని, హాల్‌టికెట్‌తోపాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా ఒక ఒరిజినల్ పాస్‌పోర్ట్, పాన్‌కార్డు, ఓటర్‌ఐడీ, ఆధార్, ప్రభుత్వ ఎంప్లాయి ఐడీ, డ్రైవింగ్‌లైసెన్స్ వెంట తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. క్యాలిక్యులేటర్‌స, సెల్‌ఫోన్లు, టాబ్స్, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్‌లు, వాలెట్ హ్యాండ్ బ్యాగ్స్, రైటింగ్ ప్యాడ్స్ లాంటివి ఎగ్జామ్ హాల్‌లోకి అనుమతించబోమని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు బూట్లువేసుకుని పరీక్షా కేంద్రాల్లోకి రావద్దని, కేవలం చెప్పులు వేసుకుని మాత్రమే రావాలని స్పష్టంచేశారు. ఓఎంఆర్ షీట్‌పైన హాల్‌టికెట్ నెంబర్, వెన్యూకోడ్‌ను, ఓఎంఆర్ షీట్‌పైన ఆన్సర్ చేయడానికి బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నును మాత్రమే వినియోగించాలని తెలుపుతూ, ఇంకు పెన్నులను వినియోగించరాదని కలెక్టర్ సూచించారు. పరీక్షా సమయం ముగిసే వరు అభ్యర్థులను బయటకు వెళ్లేందుకు అనుమతించరని కలెక్టర్ తెలిపారు. ఎగ్జామ్ రాసే అభ్యర్థులు కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమైన సెంటర్లలో రూట్‌మ్యాప్ కలిగిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లాపంచాయతీ అధికారి రంగాచారి, విద్యాశాఖ అధికారి రాము, ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.





# పాడి పరిశ్రమ ద్వారా రైతుల అభివృద్ధి

బచ్చన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: పాడి పరిశ్రమ ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య జనగామ జిల్లా ఉపసంచాలకులు డీడీ జి.ధనరాజు అన్నారు. శుక్రవారం తెలంగాణ పాడిపరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య జనగామ పరిధిలోని బీఎంసీయు పాల సేకరణ కేంద్రాల అధ్యక్షులు, కార్యదర్శులకు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల నిర్వహణ శిక్షణ శిబిరాలపై కాకతీయ కోఆపరేటీవ్ శిక్షణ కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా వారి సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపసంచాలకులు డిడి జి.ధనరాజు అధ్యక్షతన కోఆపరేటీవ్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ యాకుబ్, లెక్చరర్స్ ఎల్.రాజయ్య, జి.సంధ్యారాణి, జనగామ జిల్లా చైర్మన్ జె.సోమిరెడ్డి, మేనేజర్ హరికృష్ణ, సూపర్‌వైజర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, డైరీ సిబ్బంది, పాలసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, డైరెక్టర్లు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదాలు

## పలుమార్లు విన్నవించినా పట్టించుకోని విద్యుత్ శాఖాధికారులు... ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మరిపెడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రైతునే రాజుగా చేయాలనే ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్న నేపథ్యంలో కొంతమంది విద్యుత్‌శాఖాధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు పూర్తి స్థాయిలో నెరవేరడం లేదు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, శివారు తండాలకు వెళ్లే రహదారిలో అనేకచోట్ల విద్యుత్ స్థంభాలు ఏర్పాటుచేశారు. అక్కడ ఉన్న స్థలాలలో పిచ్చి మొక్కలు తీగల రూపంలో విద్యుత్ స్థంభాలను చుట్టేస్తున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం జరుగుతుందని, మూగ జీవులు ఎనో ్న మృతి చెందానయి మండల ప్రజలు, స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ బిల్లుల కోసం అధికారులు, సిబ్బంది తండాకు వచ్చి వెళుతున్నారే తప్ప స్థంభాలకు అల్లుకున్న తీగలను మాత్రం తొలగించడం లేదని తండావాసులు వాపోతున్నారు. మరిపెడ బంగ్లాలోని ఈద్గారోడ్, సేవానగర్, రాజీవ్ గాంధీ విగ్రహం సమీపంలో ఉన్న విద్యుత్ స్థంభాలకు రక్షణ కవచాలను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వాహనదారులు, విద్యార్థులు, పశువులు సైతనం ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నుండి వెళుతుండడంతో జంకుతూ ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో పూల బజార్, శ్రీరామ విలాస్ బజార్ పక్కన ఉన్న హుస్సేన్ వీధిలో భూమికి దగ్గరలో విద్యుత్ తీగలు ఉన్నాయని పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు తెలిపిన ప్రయోజనం లేదని వీధివాసులు ఆవేదన చెందుతున్నారు. ఇందిరానగర్‌లో రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంభం ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు మధ్యన ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# గర్భస్థ నిర్ధారణ చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



మహబూబాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: జిల్లాలో గర్భస్థ నిర్ధారణ చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆడ, మగ సెక్స్ నిష్పత్తిలో భారీగా వ్యత్యాసం ఉందని దీనికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అనుమతి, అర్హత లేకుండా అనధికారికంగా ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతూ స్కానింగ్ సెంటర్ల బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులను సీజ్‌చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్, డిప్యూటీ వైద్యాధికారి అంబరీష, డా॥ మురళీ, ప్రోగ్రామ్ అధికారి డా॥ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాలను సందర్శించిన ముఖ్యమంత్రి కార్యదర్శి స్మిత సబర్వాల్





ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: పలు ఆలయాలను ముఖ్యమంత్రి కార్యదర్శి స్మిత సబర్వాల్, హరితహారం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ హనుమకొండ పట్టణంలోని భద్రకాళి అమ్మవారిని శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులకు ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారికి ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వేయి స్తంబాల దేవాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా స్మిత సభర్వాల్ మాట్లాడుతూ వేయి స్థంబాల దేవాలయంలోని, రుద్రేశ్వరుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

అతిపురాతన కాకతీయుల నాటి, ఎంతో ఘనత ఉన్న ఆలయం వేయిస్థాంబాల గుడిఅని అన్నారు అనంతరం కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. ఆలయాల చరిత్రను వారికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రావిణ్య, ఆలయ ఈవో శేషు భారతి తదితరులున్నారు.

# భవన నిర్మాణ కార్మిక అభివృద్ధి కోసం బిఎన్ఆర్కేఎస్ కృషి

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## కార్మిక నాయకుడు వేయులకోండ సంపత్






మాముసూరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని బి.ఎన్.ఆర్.కె.ఎస్ గ్రేటర్ వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వేములకోండ సంపత్ అన్నారు. ఆయన వ్యక్తిగత జీవితం వివరుస్తూ మన చేతిలో ఏమి ఉన్న లేకున్నకాలం, మన చుట్టూ ఉన్న పరిసరాలు ఒక వ్యక్తిని ఎటువైపు అయిన నడిపిస్తాయి అనడానికి సరాగ్గా తన జీవితమే సజీవ సాక్షామని అన్నారు. చదువులో వేనుకబాటుతో పాటు పెద్ద కుటుంబం తనను ఇంకింత కృంగతీసాయని తెలిపారు. అప్పటి పరిస్దితుల దృష్ట్య ఉప్పరి కూలీల అవతారం ఎత్తడానికి పునాదులు పడ్డాయని అన్నారు. స్వగ్రామం కూలీల సహకారంతో స్థాపించిన లక్ష్మినరసింహా మేస్త్రి సంఘంతో గ్రామ కార్మిక నాయకుడిగా బాటలు పడ్డాయని తెలిపారు.

**శ్రమ దోపిడి:**

బిల్డర్లు కార్మికుల శ్రమను దోచుకోని కనీస కూలీ రేటు ఇవ్వని బిల్డర్ మాత్రం అంచెలంచేలు ఎదుగుతున్నారు. కూలీలు కూడుకు, దానికి తోడు పనికి పిలిచే మేస్త్రి కమిషన్ల పేరుతో కూలీ కట్ చేసి నిలువు దీపిడి చేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం సంక్షేమ పథకాలు అందివ్వకుండ, కార్మిక హక్కలను కాలరాస్తున్న ప్రభుత్వాలకు బుద్ది చెప్పాలనే ఉద్దేశంలో కార్మిక రాష్ట్ర నాయకుల్లు కామల్ల అయిలన్న అధ్వర్యంలో బలమైన సంఘంగా అవతరిస్తున్న బిఎన్అర్కెస్ సంఘంలో చేరి కార్మిక బతుకుల కోసం ముందుకు సాగడం జరుగుతుంవని అన్నారు

**స్వగ్రామం నుండే ప్రస్దానం:**

స్వగ్రామం నుండే కార్మిక నాయకుడిగా మొదలైన ప్రస్తావనం జిల్లా నాయకుడిగా ఎదిగి నిరంతరం కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరును ఎండాగడుతూ కార్మిక సంక్షేమనికి, హక్కుల కోసం పోరాటం చేస్తున్న బిఎన్అర్ కెఎస్ అధ్యక్షులు అయిలన్నకు వెన్నదన్నుగా ఉండి కార్మక పెన్షన్, భీమా పాలసి, గూడు లేని కార్మికులకు సొంత భవనాల పోరుకు, సంఘ భవనం కార్మిక హక్కుల, కోసం కేంద్ర రాష్ట్రలు కలిసి 44 ఉన్న చట్టాలుగా మార్చి ప్రభుత్వాలపై పోరు చేస్తూ నిరంతరం పోరాటం సాగిస్తూనే, శ్రామిక రత్న అవార్డ్‌తో 2021లో అందుకున్నారు. గ్రామ స్థాయి నుంచి, జిల్లా రాష్ట్ర నాయకుడిగా ఏదిగినా సందర్భంగా తోటి కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ అవసరం

### జిల్లా విద్య మానిటరింగ్ అధికారి శ్రీనివాస్

వేలేర్ అక్టోబర్14 ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ అవసరమని జిల్లా విధ్య మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రావారం మండలంలోని జిల్లాపరిషత్. చింతలతండ, ఎర్రబెల్లి, లక్ష్మితండ, పలు పాఠశాలల్లో జిల్లావిధ్యాశాఖ టీంతో పర్యటించారు. ప్రబుత్వం ఆదేనసారం పాఠశాల విధ్యాశాఖ తొలిమెట్టు కార్యక్రమంలో బాగంగా మధ్యాహ్న బోజన వసతులు స్వచ్చభారత్, మన ఊరు మన బడి, బోధన అభ్యాస అమలు తీరును విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాళశాలల్లో విధ్యార్థులకు ఎలాంటి అసౌర్యాలు కలగకుండా నిర్వాహకులు సంబందిత ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని విధ్యార్థుల హాజరు శాతాన్ని పెంచేవిదంగా కృషి చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు నాగ కుమారి, లీలాబాయి, మహేశ్వర్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కిన్నర రవి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి రైతు విభాగం రాష్ట్ర అద్యక్షుడు వరికెల కిషన్‌రావు,ఆరె కుల సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్ వీరితో పాటు గ్రామ ముదిరాజ్ సంఘం చైర్మన్ తాళ్ళ శ్యాంరాజ్,సంఘం డైరెక్టర్‌లు రవి,రాజు,అంజి,మహేష్,కిన్నెర సారయ్య శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు పంపిణీ

భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను శుక్రవారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అందజేశారు. సింగరేణి జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు 27 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం అదృష్టంగా భావించాలని, ఎంతో క్రమశిక్షణతో పని చేయాలని, సింగరేణి సంస్థ మనుగడకు రక్షణతో కూడిన ఉత్పత్తి-ఉత్పాదకత కోసం పని చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం పొందటం అదృష్టంగా భావించాలని, సింగరేణి సంస్థ నినాదం మేరకు పని చేయాలని సూచించారు. ఎస్ఓటుజిఎం విజయ ప్రసాద్, ఏజిఎం రామలింగం, జిఎల్ ప్రసాద్, అజ్మీర తుకారాం, బి శివకేశవరావు, సురేఖ, బి శ్యాం ప్రసాద్, క్రాంతికుమార్, డి సంజీవ రావు, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, గాల్‌రెడ్డి పాల్గోన్నారు.

## గాయపడిన కార్మికున్ని పరమార్శించిన చిలువేరు రాజేందర్

మాముసూర్ అక్టోబర్14 ప్రభాతవార్త:



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుడు మచ్చాపూర్ గ్రామానికి చెందిన ఒరుగంటి రామ్ కుమార్ తండ్రి రాజు ప్రమాదావాశాత్తు జరిగిన రోడ్డ ప్రమాదంలో తీవ్రగాయాలు వలన హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతున్న బిఎన్ఆర్కెఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ (రాజు) శుక్రవారం పరమార్శించారు. ప్రమాదానికి సంబందించిన కారనాలు అడిగి తెలుసుకుని తన కుటుంబానికి అండగా సంఘం ఉంటుందని హామీ ఇచ్చారు. పరమార్శించిన వారిలో సంకినేని కృష్ణ, రమణ్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జననీ సర్కార్ బిటి2 ప్రత్తి విత్తనాల సాగు ప్రదర్శన

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో జననీ సీడ్స్ వారి సర్కార్ భీటి 2 ప్రత్తి విత్తనాల సాగుపై ప్రదర్శన ఏర్పాటు చేశారు.మండల కేంద్రానికి చెందిన రైతు పొచనపల్లి రవి తనకున్న రెండెకరాల భూమిలో వేసిన జననీ సీడ్స్ వారి సర్కార్ వారి బీటి2 ప్రత్తిని సాగు చేయగా వారి భూమి వద్ద ప్రదర్శన కార యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ హజరయ్యారు.రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు తెలిపారు.జననీ సీడ్స్ జోనల్ మేనజర్ ముఖ్య అతిదిగా హజరయి సర్కార్ బీటి 2 పంటపై రైతులకు అవగాహన కల్పించారు.బీటి2 ప్రత్తి విత్తనం చెట్టు ఏపుగా పెరుగుతుందని ఇట్టి రకం తొందరగా కాపు రావడం వలన రసం పీల్చు పరుగు గులాబి పురుగు ఇరత కీటక నాశనాలను తట్టుకోగలదని రైతులకు వివరించారు.ఈ ప్రదర్శనకు వివిద గ్రామాల నుండి దాదాపు ఐదు వందల మందికి పైగా రైతులు హాజరయి ప్రత్తిని సందర్శించారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వి శంకర్,మార్కెటింగ్ ఆఫీసర్ గొడిశాల రంజిత్ కుమార్,కంపనీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కార్యదర్శులతో డీఎల్‌పివో సమావేశం

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో డిఎల్‌పివో కల్పన సమావేశం ఏర్పాటు చేశారు.గ్రామపంచాయతీ రికార్డుల వెరిఫికేషన్‌పై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మండలంలోని గ్రామాల కార్యదర్శులు హాజరయ్యారు. గ్రామపంచాయతీల రికార్డులు సరిగా మేయింటేన్ చేయాలని లేనట్లయితే చర్యలు తప్పవని కార్యదర్శులకు సూచించారు.ఈ సమావేశంలో ఎంపిఓ అప్జల్ పాల్గొన్నారు.






## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**పాలకుర్తి, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, రాజు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సీఐటీయు మూడవ మండల మహాసభకు చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశంలో రాష్ట్రంలో ఉద్యోగ కార్మికులకు సామాజిక భద్రత కరువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు సవరణచేస్తూ పెట్టుబడిదారులకు బహుళజాతి కంపెనీల పారిశ్రామిక వేత్తలకు యజమానులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడటానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో విజేందర్, మాచర్ల సారయ్య, సోమసత్యం, సోమయ్య, ఇస్తారి, చిక్కుడు మల్లయ్య,దేవేందర్, నవీన్, సంపత్, దర్గయ్య, సోమన్న, కొమురయ్య రమేష్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు చీరల పంపిణీ చేసిన ఎంపీపీ

**బచ్చన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
ప్రజల ఆరోగ్య రక్షణలో ఆశా వర్కర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక 30పడకల ఆరోగ్యకేంద్రంలోను డాక్టర్ సిద్ధార్థరెడ్డి అధ్యక్షతన



సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డితో కలిసి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన 42మంది ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు కరోనా సమయంలోను, ఇంటింటా సీజనల్ జ్వరం సర్వేలోను, ఇలా ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ నేరుగా ఇంటింటికి మందులను సరఫరా చేస్తూ ఆరోగ్యసేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. అందుబాటులో ఉంటూ నిత్య ఆరోగ్యసేవలు అందచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రజాప్రతినిధుల సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, డాక్టర్లు సిద్దార్థరెడ్డి, స్ఫూర్తి స్పందన, కిషోర్, అనురాధ, చారి, వైద్యసిబ్బంది పలు గ్రామాల ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌడ మహాసభను విజయవంతం చేయండి

**పాలకుర్తి, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
ఈనెల 19న యాదగిరిగుట్టలో జరగబోయే కల్లుగీత కార్మికసంఘం మూడవ మహాసభను విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని బమ్మెర, గూడూరు, ఈరవెన్ను, తిరుమలగిరి గ్రామాలలో మహాసభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కార్పోరేషన్‌కు నిధులు వెంటనే కేటాయించాలని ప్రతీ జిల్లాకు నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ సమస్యల పరిష్కార కోసం యాదగిరిగుట్టలో జరగబోయే మూడవ మహాసభను ప్రతీ గౌడ సభ్యుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగన్న రమేష్, కొండయ్య, మూల మహేష్, బత్తిని సురేష్, దేవన్న, పర్శరాములు, సోమయ్య, కొంరెల్లిసురయ్య, యాదయ్య, గట్టయ్య, స్వామి, శ్రీను, సమ్మయ్య, మహేందర్, కుమార్, స్వామి,శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపిన రంజిత్, ఉదయ్‌కిరణ్

**జనగామ టౌన్, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించి జిల్లా కీర్తిని మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కోరారు. తెలంగాణ సీనియర్ మహిళ పురుషుల అథ్లెటిక్ మీట్‌లో జనగామ జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మెమోంటోలు సాధించడంతో శుక్రవారం కలెక్టరేట్‌లో క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుదలతో శ్రమించి శిక్షణపొంది భవిష్యత్‌లో అనేక విజయాలు సాధించి జిల్లా కీర్తిని పెంపొందించాలని కలెక్టర్ కోరారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈనెల 8వ తేదీన హన్మకొండలోని జేఎన్ఎస్ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ అథ్లెటిక్ పోటీలలో జనగామ జిల్లా తరుపున పాల్గొన్న టి.రంజిత్ పురుషుల విభాగంలో బంగారుపతకం, డిస్కస్ త్రోలో బ్రాంజ్‌మెడల్ సాధించారు. అలాగే జి.ఉదయ్‌కిరణ్ అథ్లెటిక్స్ 8వందల మీటర్స్‌లో గెలుపొంది బ్రాంజ్ మెడల్ సాధించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ జీవి గోపాలరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో తెరాస అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం

**జనగామ, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి పర్యవేక్షణలో మునుగోడులోని నాంపల్లి మండలం నవిల్లగూడెం గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటువేయాలని కోరుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న విధానాల గురించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జనగామ టీఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి మల్లిగారి రాజు, తెరాస టౌన్ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్, రైతునాయకులు కులగాని శ్రీనివాస్, నమిలే గూడెం ఇన్‌చార్జి, జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, పార్టీ సీనియర్‌నాయకులు కన్నారపు ఉపేందర్, పార్టీ నాయకులు మోతె ఐలయ్య, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ తుంగ, నమిలేగూడెం గ్రామపార్టీ అధ్యక్షుడు ఎర్రెడ్ల మోహన్‌రెడ్డి, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూత్‌కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిగా మేరుగు రవీందర్

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పీసీసీ మెంబర్ సింగపురం ఇందిర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ ఆధ్వర్యంలో కొత్తపల్లి యూత్ అధ్యక్షునిగా మెరుగు రవీందర్‌ను శుక్రవారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి యూత్ తరుపున క్షేత్రస్థాయిలో కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా గోవింద్‌అనిల్, ముక్కెర సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర కోటేశ్వర్, కార్యదర్శిగా గుగ్గిల్ల రాజేందర్, సహాయ కార్యదర్శిగా ముక్కెర మధుకర్, కోశాధికారిగా గోవిందు లింగస్వామి, కార్యవర్గ సభ్యులుగా గట్టు అన్వేష్, గోవింద్ కుమార్, జోగు అనిల్, గట్టు సంతోష్, బోనెపల్లి వీరారెడ్డి, అజ్మత్ సయ్యద్, అన్వర్ బేగ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రాజయ్య, గుగ్గిళ్ల ఐలయ్య, మధుసూదన్‌రెడ్డి, మెరుగు రాజయ్య, చొక్కారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గోవిందు ఎల్లయ్య, గోవిందు మల్లేశం, గాదె రాంచంద్రు, ఐలపాక వెంకటేష్, బేగ్ అంజు మారబోవిన బిక్షపతి, గట్టుస్వామి, డబ్బా ఎల్లయ్య పాల్గొన్నారు.



## తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించిన పర్యవేక్షణ టీమ్

**రఘునాథపల్లి, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా 1నుంచి ఐదవ తరగతుల విద్యార్థులలో తెలుగు, గణితం,ఇంగ్లీష్‌లో కనీస సామర్థ్యాలు సాధించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమంను శుక్రవారం ఎంపీపీఎస్ అశ్వరావుపల్లి పాఠశాలను ప్రార్థన సమయం నుంచి రఘునాథపల్లి ప్రధానోపాధ్యాయులు బి.నాగభూషణం తొలిమెట్టు పర్యవేక్షణ టీమ్‌తో సందర్శించారు. కార్యక్రమంలో అమలు తీరులో ఉపాధ్యాయులు వినియోగిస్తున్న పాఠ్యప్రణాళికలు, టీఎల్ఎం రికార్డును పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనను ప్రత్యక్షంగా పరిశీలించి విద్యార్థులలో తగిన సామర్థ్యాలను ఎలా సాధించాలో తగిన సూచనలు చేయడం, బోధించిన అంశాల్లో 80శాతం విద్యార్థులు ఆశించిన సామర్థ్యాలు సాధిస్తేనే తరువాత పాఠానికి వెళ్లాలని,వార్షిక పీరియడ్ ప్రణాలిక ప్రకారం పాఠ్యాంశాలు బోధించాలని తెలియచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనితకుమారి, తొలిమెట్టు పర్యవేక్షణ టీమ్ సిహెచ్.నాగరాజం, పి.ఇన్నారెడ్డి, జి.రాజేందర్, సీఆర్‌పీ వై.కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## గీత కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

**జఫర్‌గఢ్, అక్టోబరు 14, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడుకి ప్రభుత్వం తరుపున రూ.15వేలు ఆర్థికసాయం చెక్కును జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ జఫర్‌గఢ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికిచెందిన కొడిమెల శేఖర్‌కు, ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిన కల్లుగీత కార్మికుడికి తీవ్రగాయలు కాగా, ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.15వేల ఇన్సూరెన్స్ చెక్కును అందచేశామని తెలిపారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ పొన్నాల జ్యోతినాగరాజు, ఎంపీటీసీ యాల నీలమ్మ, సోమిరెడ్డి, హిమ్మత్‌నగర్, వర్కింగ్‌ప్రెసిడెంట్ రమేష్, బీసీవెల్ఫేర్ ఆఫీసర్, గీతకార్మిక నాయకులు పాల్గొన్నారు.



# పాత్రికేయులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

**-బిఎస్పి మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు డిమాండ్**

**-నాయబ్ తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



పాత్రికేయులకు నివేశన స్థలాలు, డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయాలని కోరుతూ బిఎస్పి మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్‌తో కలిసి కాటారం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాయబ్ తహశీల్దార్ రామ్మోహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బొడ్డు రాజబాబు మాట్లాడుతూ..కాటారం మండల పరిధిలో అనేక ఏండ్ల తరబడి పాత్రికేయ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టె వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తూ పాత్రికేయ వృత్తిలో ఎండనక, వాననక, రాత్రి, పగలు తేడా లేకుండా వారి ప్రాణాలను సైతం తెగించి వృత్తి ధర్మాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. వారి సేవలను ప్రభుత్వం వెంటనే గుర్తించి, పాత్రికేయులను గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని, మండలంలో పాత్రికేయులకు నివేశన స్థలాలు, డబుల్ బెడ్‌రూంలను వెంటనే మంజూరు చేసి వారికి తగిన న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఎస్పి పలిమెల మండల అధ్యక్షుడు కల్లూరి వెంకటి, బిఎస్పి కాటారం మండల కో-కన్వీనర్ యండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కాటారం మండలంలోని విలాసాగర్ ఎస్సీ పాఠశాలలో వార్డు సభ్యులు మధూకర్ విద్యార్థులకు నోట్ బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి లత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ అధికారిని సస్పెండ్ చేయాలి

మొగుళ్లపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మహిళా పంచాయతీ కార్యదర్శుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, వారి అసభ్య పదజాలాలతో మాట్లాడుతుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నా మండల పంచాయతీ అధికారిని సస్పెండ్ చేయాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. .పంచాయతీ కార్యదర్శులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, గతంలో ఎంపిఓ బాధలు భరించ లేక ఇద్దరు కార్యదర్శులు ఏకంగా ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయారని అన్నారు. జిల్లా యంత్రాంగం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల అతని తీరును నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు అందుబాటులో యాసంగి విత్తనాలు

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

మహాముత్తారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రస్తుత యాసంగిలో పెసర, మినుము, శనగ, కంది, వేరుశనగ విత్తనాలు తెలంగాణ సీడ్స్ వరంగల్ వారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు మహాముత్తారం మండల వ్యవసాయాధికారి కె.సతీష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావలిసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. పెసర 2కిలోలు రూ.209.40, మినుము 2కిలోలు రూ.204.50, శనగ 25కిలోలు రూ.1575, కంది 2కిలోలు రూ.200.60, వేరుశనగ 25కిలోలు రూ.2260, నువ్వులు కేజి రూ.200(జగిత్యాలలో అందుబాటులో కలవు) ఉన్నట్లు వ్యవసాయాధికారి సతీష్ తెలిపారు. కావున సంబంధిత రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గంజాయి వినియోగదారుల అరెస్ట్

**-35గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్స్ స్వాధీనం**

**-కేసు నమోదు..రిమాండ్‌కు తరలింపు**

కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని బయ్యారం గ్రామంలో ఇద్దరు వ్యక్తులు కావిరి రాజేందర్, పసుల గౌతంలు గంజాయి సేవించుటకు తయారయ్యే క్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుకు వచ్చిన సమాచారం మేరకు కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్, పోలీస్ సిబ్బంది పట్టుకొని కాటారం తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు సమక్షంలో విచారించారు. ఈనేపథ్యంలో గత ఆరు నెలల నుండి గంజాయి సేవిస్తున్నట్లుగా ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 35గ్రాముల గంజాయి, రెండు స్మార్ట్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో గంజాయి సేవించినా, విక్రయించినా ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు.



## బుగులోని జాతర చైర్మన్‌గా కడారి జనార్ధన్ ఏకగ్రీవం

రేగొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర చైర్మన్‌గా శుక్రవారం కడారి జనార్ధన్‌ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ అనిల్ కుమార్, సర్పంచ్ కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఎన్నికకు సహకరించిన నాయకులకు, జాతర డైరెక్టర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కట్ల మధుసూదన్ రెడ్డి, ఆలయ ఈఓ బిల్ల శ్రీనివాస్, ఎంపిటీసీ గంట గోపాల్, సింగిల్‌విండో డైరెక్టర్ చల్లగురుకుల సుదర్శన్, సమ్మక్క-సారాలమ్మ జాతర చైర్మన్ పర్వ శ్రీనివాస్, జాతర డైరెక్టర్లు బక్కతట్ల ఓదాకర్, కొప్పుల రాములు, అమ్ముల సదయ్య, రావుల శ్రీధర్, గడ్డం రజిత, పూజారి రవి, గ్రామ తెరాస ఉపాధ్యక్షులు లాంసాని దేవేందర్, సుంకరి శ్రీధర్, వార్డు సభ్యులు మొగిలి, శేఖర్, మచ్చిక రాజకుమార్, పూజారి కర్మచల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గురుకులాల్లో తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు విద్య అవకాశం కల్పించాలి

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ మహాత్మజ్యోతిరావుపూలే మైనార్టీ గురుకులాల్లో తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు విద్య అవకాశం కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ గోపిసార్ ద్వారా తెలంగాణ గురుకుల కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలంలోని వివిధ గ్రామాలు తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు విద్యఅవకాశం కల్పించాలని ఎబిఎస్ఎఫ తరుపున జిల్లా కలెక్టర్‌కు స్పందించి వరంగల్ జిల్లా పరిధిలోని ఎవరైనా తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులు ఉంటే సంబంధించిన జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్సీవో) దరఖాస్తు చేసుకోనివుంటే ఆ యొక్క విద్యార్థులకు విద్యా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. చాలా మంది తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ఆర్సీఓ కార్యాలయాల దరఖాస్తు చేసుకోగా ఆర్సీవో పరిధిలో లేదని చెప్పడంతో విద్యార్థులకు తల్లిదండ్రులు హైదరాబాద్ వెళ్లలేని పరిస్థితిలో విద్యను మధ్యలోనే మానేసి పరిస్థితి నెలకొంది. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ఆర్సీవో పరిధిలోనే అడ్మిషన్ ఇచ్చే విధంగా చూగలరని జిల్లా కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గిరిజన సంక్షేమ మహాత్మ జ్యోతిరావుపూలే మైనార్టీ గురుకులాల కార్యదర్శులు ఎబిఎస్ఎఫ తరుపున వరంగల్ జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దండు కన్నయ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని నాయకులు ఆక్రమించుకున్నారని రోడ్డెకిన్న బాధితులు

**ఫ్లెక్సీలతో నిరసన తెలిపిన వైనం**

**తమ భూమి తమకు ఇవ్వకుంటే ఆత్మహత్యలకు పాల్పడుతామని వాపోతున్న బాదితులు**

నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

తమ భూమిని అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు విపక్ష కాంగ్రెస్ నాయకులు అక్రమంగా ఆక్రమించుకొని తమను భయభ్రాంతులకు గురి చేస్తూ బయపెడుతున్నారని బాధిత కుటుంబం రోడ్డెక్కి ఫ్లెక్సీ, పెట్రోల్ బాటిళ్లతో ఆత్మహత్యకు పాల్పడుతామని నిరసన తెలిపిన సంఘటన మండలంలోని శనిగరం శివారులో చోటు చేసుకుంది. బాదితుల కథనం ప్రకారం శనిగరం గ్రామ శివారు జాతీయ రహదారి సమీపంలో గల సర్వే నెంబర్ 303, 305లో 37 గుంటల భూమి మండల కేంద్రానికి చెందిన సాదం ఐలు కొమురు పేరుతో ఉన్నప్పటికి ఈ భూమిని మండలానికి చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఆక్రమించుకోవడంతో పాటు తమ భూమిని తాము చదును చేసుకుంటుండగా ఈ భూమిని మేము కొనుగోలు చేశామంటూ ఈ ఇరు పార్టీల నాయకులు గొడవకు దిగి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాదిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి లేని చిన్నారులకు జీవనాధారంగా ఉండే ఈ భూమిని ఇలా రాజకీయ నాయకులు కబ్జాలు చేసుకొని భయభ్రాంతులకు గురి చేయడం బాదాకరమని దీనిపై సంబంధిత అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని తమకు అప్పగించక పోయినట్లయితే ఆక్రమణకు గురైన తమ భూమి వద్దనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంటామని బాదిత కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం సంఘటన స్థలానికి చేరుకొని బాదిత కుటుంబంతో మాట్లాడి దీనిపై ఎవరి వద్ద సరైన పత్రాలు ఉంటాయో వారికే ఈ భూమిని చెందుతుంది. దీనిపై సంబందిత అధికారులకు మీకు సంబందించిన పత్రాలు ఉన్నట్లయితే చూపించండి అని సూచించడంతో బాదిత కుటుంబ సభ్యులు శాంతించారు. ఈ విషయం మండలంలో దావణంలా వ్యాపించింది.



# నర్సరీల మిరప నారుతో తీవ్రంగా నష్టపోయిన రైతులు





### పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న నర్సరీలు

### అనుమతులు లేని నర్సరీలపై చర్యలు శూన్యం

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త ః**

నర్సరీలో మిరప నారు కొని పంటలను సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయిన సంఘటన మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మేడిదపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన వీరభద్రం మల్లేష్ అనే రైతులు కూసుమంచి మండలంలోని పద్మజ నర్సరీలో ఒక మిర్చి మొక్క ఖరీదు ఒక రూపాయి 80పైసలు పెట్టి సుమారు 40వేల మొక్కలను సుమారు రూ. 72వేలకు మిర్చి మొక్కలను కొనుగోలు చేసి మిర్చి పంటను సాగు చేయగా నర్సరీలో కొన్న నారు వల్ల మిర్చి తోట ఏపుగా ఎదగకుండా మొదటిలోనే చీడపీడలు వ్యాపించడం వలన పంటలను సాగుచేసిన రైతులు నర్సరీలో కొన్నారు. నకిలీదని తెలిసి నష్టపోయామని లబోదిబోమంటున్నారు. ఆరుగాలం శ్రమించి రూ. వేలు పెట్టుబడి ఆందోళన చెందుతున్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎన్నో నర్సరీలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. కొంత మంది నిర్వాహకులు తక్కువ విస్తీర్ణానికి అనుమతులు తీసుకొని ఎక్కువ విస్తీర్ణంలో నర్సరీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అనుమతి లేనినర్సరీలపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం అధికారులకు పూరినత అనుమతులు ఇచ్చిన పట్టించుకోవట్లేదు. అనుమతులు లేని నర్సరీలలో రైతులకు రూ. లక్షల మొక్కలను విక్రయిసూనత రూ. లక్షల సొమ్ము చేసుకుంటున్నారు. నర్సరీ యాజమాన్యాలు విక్రయించిన మొక్కలకు ఏలాంటి బిల్లు గాని గ్యారెంటీ గాని రైతులుకు హామీ ఇవ్వకుండా నకిలీ మొక్కలను రైతులకు అప్పగించి చేతులు దులుపుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ సంవత్సరం ఎక్కువ విస్తీర్ణంలో రైతులు మిర్చి పంటలను నర్సరీలో కొన్న మిర్చి నారుతో సాగు చేశారు. ముందు ముందు ఇలాంటి సంఘటనలు ఎనోనన జరగవచ్చని రైతులు అభిప్రాయ పడుతున్నారు. మండల పరిధిలో అనుమతులు లేని నర్సరీలపై వ్యవసాయ అధికారులు ఏలాంటి పర్యవేక్షణ లేకుండా వారిపై చర్యలు తీసుకోకపోవడం వలన పంటలు సాగు చేసినరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మేడిపల్లిలో మిర్చి పంట సాగు చేసిన రైతుల పంటలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించి నర్సరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తోటలను పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ ఉన్నం రాజశేఖర్, జాలకంటి సాగర్‌రెడ్డి, బాజా సత్యనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్లుగా జీతం రావడం లేదు...

### - ఉల్వనూరు పీహెచ్‌సీ పారిశుధ్య కార్మికురాలి ఆవేదన
### - కలెక్టర్, డీఎంహెచ్‌వోలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు
### - ఆస్పత్రి తన కుమార్తెలతో ఆందోళన

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 14 – ప్రభాతవార్త:**

ఎవరైనా సరే తాము చేసిన పనికి వేతనం ఇస్తే... మరింత ఉత్సాహంగా పనిచేయాలని అనుకుంటారు... కానీ రెండేళ్లుగా జీతం డబ్బులు రాకపోతే వారి పరిస్థితి ఏంటి... కుటుంబ పోషణ ఎలా ఉంటుంది... అసలు అధికారులైనా రెండేళ్ల నుంచి జీతం డబ్బులు ఇవ్వకుండా ఏం చేస్తున్నారు... రోజువారీ కూలీకి వెళ్లినా ఉదయం వెళ్తే సాయంత్రం... లేక మరుసటి రోజు కూలి డబ్బులు ఇచ్చేస్తారు... కానీ తనకు నెలంతా కష్టపడినా డబ్బులు ఇవ్వడం లేదంటూ ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పారిశుధ్య కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఉల్వనూరు పంచాయతీలోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలోని గత రెండేళ్లనుంచి పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కట్ట లక్ష్మీ వేతనాలకు సంబంధించిన సమస్యలకు శుక్రవారం ప్రరభుత్వ వైద్యశాలలో తనకున్న ఇద్దరు కుమార్తెలతో ధర్నాకు దిగింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యం ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని ప్రగల్బాలు, ప్రకటనలు చేయడం దాంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలోని సిబ్బంది సైతం పూర్తిస్థాయిలో సమకూర్చమని వారికి వేతనాలు నెలవారీగా మంజూరు చేస్తున్నామని వైద్యశాలలో ఆయా పారిశుధ్య ఉద్యోగానికి ఖాళీగా ఉన్న పోస్టుల్ని భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి పరిమితమయ్యారు తప్ప వైద్యశ్రాలలోని పారిశుధ్య కార్మికురాలికి రెండేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న కట్ట లక్ష్మీకి నేటి వరకు చిల్లిగవ్వ వేతనం రాకపోవడంతో ఆమె ఆక్రోశానికి గురై శుక్రవారం ఉల్వనూరు గ్రామంలోని పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేసింది. ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ... గత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, డీఎంహెచ్‌వో కార్యాలయానికి, ఉన్నతాధికారుల కార్యాలయాలకు ప్రదక్షిణలు చేసినా రెండేళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థానిక వైద్యులు, సంబందిత వైద్యాధికారులకు చెప్పినా స్పందించడం లేదు. నాటి నుంచి నేటి వరకు వైద్యశాల పారిశుధ్య విధులు నిర్వహించేవారు ఎవరూ లేనందున గదులలో, బెడ్‌లలో అపరిశుభ్రత అంతులేకుండా అలముకున్న పట్టించుకునే వారే కరువయ్యారని పరిశుభ్రతలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని చెత్త కుప్పలు నీడిల్స్, కాటన్, మాత్రలు, బెడ్లపై వేసిన దుస్తులు సైతం మలినంగా మారి మహమ్మారి రోగాలకు ఉల్వనూరు వైద్యశాల మార్గదర్శైందని, అయినా వైద్య సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కార్యాలయాలకు సంబంధిత వైద్యాధికారుల వద్దకు తిరిగితిరిగి రెండేళ్లు పూర్తి కావస్తున్నప్పటికీ నేటి వరకు వేతనాలు రాకపోవడంతో కుటుంబ ఆర్థిక సంక్షోభంలో కురుకుపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన ఇద్దరు కుమార్తెలను తానే పోషించుకోవాలని, కానీ జీతం డబ్బులు రాకపోవడంతో దుర్భర జీవనం గడుపుతున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు స్పందించి తనకు వేతనాలు అందించి తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

**– మమ్మల్ని ఆదుకోండి : కట్టా లక్ష్మీ కుమార్తెలు**



మా అమ్మ కష్టపడి మమ్మల్ని సాకుతోంది. రెండేళ్ల నుంచి మా అమ్మకు జీతం రావడం లేదు. కుటుంబ భారమంతా మా అమ్మమీదనే ఉంది. మమ్మల్ని చదివించాలన్నా, మా ఆలనా పాలనా చూడాలన్నా మా అమ్మే చూడాలి. ఎన్నో ఏళ్లుగా మా అమ్మ ఇక్కడే పారిశుధ్య పనులు చేస్తోంది. కానీ గత రెండేళ్లుగా డబ్బులు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ఇంట్లో పూటగడవటం కూడా కష్టమవుతోంది. కలెక్టర్, అధికారులు స్పందించి మాకు న్యాయం చేయండి. మా అమ్మకు వెంటనే డబ్బులు ఇప్పించండి.



# రామయ్యను దర్శించుకున్న బీజాపూర్ ఎమ్మెల్యే

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ ఎమ్మెల్యే విక్రం మాండవి శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం విక్రం పాత్రికేయులతో మాట్లాడుతూ .. భద్రాచలం రామాలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటని, మంచి విశిష్ట కలిగిన దేవాలయం అని, ఈ పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుండి భక్తులు వస్తూంటారని, కానీ కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం పట్టణం, ఆలయ అభివృద్ధి గురించి ఆలోచన చేయకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. నేను ఒక శాసనసభ్యుడిగా మా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్ళి సాధ్యమైనంతవరకు ఒక్కడ అభివృద్ధికి కృషి చేసే విధంగా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజాపూర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు లాలు, డీసీసీబీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్, భద్రాచల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, సరెళ్ళ వెంకటేష్, రాముగౌడ్, కానుబుద్ధి దేవా, చింతిరేలా సుధీర్, యాడారి ప్రదీప్, మగపు రాజు, శేషు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం



### -ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ ఎమ్మెల్యే విక్రంసహామాడవి
### -పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న ఛత్తీస్‌ఘడ్ ర్రాషానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే, బృందం
### -లక్ష్మీనగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బృందానికి సన్మానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారం చేజెక్కించుకుంటుందని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ ఎమ్మెల్యే విక్రంసాహోమాడవి, బీజాపూర్ డీసీసీ ప్రెసిడెంట్ లాల్‌రాథోడ్, జడ్పీచైర్మన్ సంకల్ప్‌కూడియాలు అన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విక్రంసాహోమాడవి బృందం శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ బృందానికి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వారు ఉద్దేశించి మాట్లాడుతూ .. కేంద్రంలోని ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై దేశ ప్రజలు విసిగెత్తిపోయారని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేసుకుంటుందని వారు అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ జడ్పీవైస్ చైర్మన్ కారం కమలేష్, దుమ్ముగూడెం మండల పార్టీ అద్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలక వెంకటరమణారెడ్డి, ఎస్.అప్పలరెడ్డి, వేముల శ్రీనివాస్, తోటమళ్ళ సంగీతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి చంటిబాబు, తెల్లం హరికృష్ణ, లంకా శివకుమార్, కనుబుద్ధి దేవా, లంకా సంపత్, డింగి సందీప్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఎంపీపీఎస్ పోలవరం, పీఎస్ నకిరిపేట, యుపీఎస్ టేకులచెరువు పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎఫ్‌ఎల్‌ఎన్‌లను వివరించడం జరిగింది. పోలవరం పాఠశాలలో ఎస్‌ఎల్‌ఎన్‌లను సరిగా ఇంప్లిమెంట్ లేనందున ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వమని మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్యను ఆదేశించారు. ఈ సందర్శనలో సెక్టోరల్ ఆఫీసర్ సైదులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు సంబంధించిన పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రమౌళి పంపిణీ చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ంగా వెనుకబడి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్స హించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్స రం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌ను అమలుచేస్తుంది. దీని ద్వారా విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌ను పొందుటకు స్పూర్తి ఫౌండేషన్ వారు మెటీరియల్‌ను అందచేశారు. ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, దీనిని చదవి మంచి ఫలితాలు సాధించి స్కాలర్‌షిప్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, మేకల కృష్ణయ్య, గంట సత్యనారాయణ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు,



విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

ఈ నెల 13న జెఎన్ఎస్ హన్మకొండ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి టెన్నికాయిట్ ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన



మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన బి. శృతి, ఎ. పూజిత అనే విద్యార్థినులు రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రమౌళి, పిఈటి మహంకాళి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 15, 16, 17 తేదీలలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే పోటీలలో పాల్గొంటారని విద్యార్థినుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పబ్లిక్ సర్వీస్ కమీషన్ మార్గదర్శకాలు పాటించాలి

**- గ్రూపు I పరీక్షలు సజావుగా నిర్వహించాలి**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మార్గదర్శకాలు, నియమ నిబంధలను సమగ్ర అవగాహన చేసుకొని గ్రూపు 1 పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ మార్గదర్శకాలకు సంబంధించిన చెక్‌లిస్టును పూర్తిగా అవగాహన చేసుకుని పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థులు ఉదయం 8:30 నుండి 10:15 లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆర్టీసీ సేవలను జిల్లాలోని వివిధ గ్రామాల నుండి రూట్ మ్యాప్‌ల వారిగా అధిక సంఖ్యలో బస్సులను నడపాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో బందోబస్తు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద మహిళా పోలీసులు తప్పనిసరిగా ఉండాలని, పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్‌ను అమలు చేయాలని ట్రాఫిక్ సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అధికారులు విల్సన్, కొమురయ్య, రమేష్, అబ్దుల్ హై, రమేష్ రాథోడ్, జనార్దన్ రెడ్డి, ప్రసన్న రాణి, నాగభవాని, పాల్గొన్నారు.



## పొంచి ఉన్న ప్రమాదాలు

**- పలుమార్లు విన్నవించినా పట్టించుకోని విద్యుత్ శాఖాధికారులు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

*మరిపెడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రైతునే రాజుగా చేయాలనే ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్న నేపథ్యంలో కొంతమంది విద్యుత్‌శాఖాధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు పూర్తి స్థాయిలో నెరవేరడం లేదు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, శివారు తండాలకు వెళ్లే రహదారిలో అనేకచోట్ల విద్యుత్ స్థంభాలు ఏర్పాటుచేశారు. అక్కడ ఉన్న స్థలాలలో పిచ్చి మొక్కలు తీగల రూపంలో విద్యుత్ స్థంభాలను చుట్టేస్తున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం జరుగుతుందని, మూగ జీవులు ఎన్నో మృతి చెందానయి మండల ప్రజలు, స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ బిల్లుల కోసం



అధికారులు, సిబ్బంది తండాకు వచ్చి వెళుతున్నారే తప్ప స్థంభాలకు అల్లుకున్న తీగలను మాత్రం తొలగించడం లేదని తండావాసులు వాపోతున్నారు. మరిపెడ బంగ్లాలోని ఈద్గారోడ్, సేవానగర్, రాజీవ్ గాంధీ విగ్రహం సమీపంలో ఉన్న విద్యుత్ స్థంభాలకు రక్షణ కవచాలను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వాహనదారులు, విద్యార్థులు, పశువులు సైతనం ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నుండి వెళుతుండడంతో జంకుతూ ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో పూల బజార్, శ్రీరామ విలాస్ బజార్ పక్కన ఉన్న హుస్సేన్ వీధిలో భూమికి దగ్గరలో విద్యుత్ తీగలు ఉన్నాయని పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు తెలిపిన ప్రయోజనం లేదని వీధివాసులు ఆవేదన చెందుతున్నారు. ఇందిరానగర్‌లో రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంభం ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు మధ్యన ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులను నియంత్రించాలి

*తొర్రూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

జిల్లాలో దళితులు, గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలపై విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులను నియంత్రించాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్‌కి తొర్రూరు జెడ్పీటీసి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ శుక్రవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో దళిత, గిరిజన, ఆదివాసీ మరియు ఇతర వెనుకబడిన వర్గాల ప్రజలు అధికంగా నివసిస్తున్నారని, విద్యుత్ అధికారులు రైడ్ నిర్వహించి అధిక జరిమానాలు విధించటం వలన నిరుపేదలు ఇబ్బ ందులకు గురవు తున్నారన్నారు. ఇప్పటికైనా నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతాలపై అధికారులు తనిఖీలు ఆపాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎల్ఐసి ఏజెంట్ మనుగడకు ముప్పు తెస్తే సహించేది లేదు

**- లియాఫి వరంగల్ డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్**

*మహబూబాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

గత నెల 1వ తారీఖు నుండి ఎల్ఐసి ఏజెంట్ల మరియు పాలసీదారుల సమస్యలను పరిష్కరించాలని దేశవ్యాప్తంగా సమ్మెను నిర్వహిస్తున్నామని



లియాఫి వరంగల్ డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) కార్యాలయం ముందు మహబూబాబాద్ బ్రాంచ్ లియాఫి అధ్యక్షులు బానోత్ రామచంద్రు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు ఏజెంట్స్ రెస్టడే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన పాలసీదారుల ప్రీమియంపై జిఎస్టిని తొలగించాలని, పాలసీ లోన్‌పై వడ్డీరేటును తగ్గించి పాలసీలపై బోనస్‌లు పెంచాలన్నారు. అదేవిధంగా సీనియర్ ఏజెంట్ లియాఫి యర్నం శ్రీరాములు మాట్లాడుతూ 5 సం॥లకు పైగా పెండింగ్‌లో ఉన్న పాలసీలను పునరుద్దరి ంచాలని, పెరుగుతున్న నిత్యావసర సరుకులకనుగుణంగా ఏజెంట్ కమీషన్ పెంచాలని, అట్లే ఏజెంట్ గ్రాట్యుటీ లెక్కింపు విధానాన్ని మార్చాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణారెడ్డి, రావిరాల పురుషోత్తం, మహిపాల్ రెడ్డి, రబ్బాని, ఖలీం, నాగముని, జమీల్, ఏబిబి చారి, శ్రీనివాసా చారి, పాశం శ్రీనివాస్, వి.ముఖేష్, శ్రీనివాస్, నారాయణ, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పోడు భూముల పట్టాలివ్వాలి

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం నిర్వహిస్తున్న పోడు భూములపై సర్వేను అధికారులు పారదర్శంగా నిర్వహించి అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి దేశెట్టి రామచంద్రయ్య మాట్లాడుతూ తరతరాలుగా ఆదివాసీలకు అటవీ ప్రాంతం పేదలకు అడవులలోనే జీవనాధారం కొనసాగిస్తున్నారని వారి పోరాటాల ఫలితంగా 2006లో గత ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితులలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పోడు భూముల సమస్య ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ సమస్యను విస్మరించి పోడు రైతులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు అర్హులైన ప్రతి ఒక్క రైతుకు పోడు భూముల పట్టాలివ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జు దేవేందర్, చారి హరీష్, ఎస్‌కె. తాజ్ పాషా, బోనగిరి మధు, భట్టు చైతన్య, మాదారపు నాగరాజు, గుజ్జు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వశక్తితో రాణించాలి : ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు

**నెల్లికుదురు,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదిరిచూడకుండా తనకున్న నైపుణ్యాలతో స్వశక్తితో రాణించి,జీవితంలో స్థిరపడాలని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు యువతకు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో మండల కేం ద్రానికి చెందిన వద్ది ముత్తయ్య నూతనంగా ఏర్పాటుచేసిన విక్రమాదిత్య మోటార్స్ వారి ఆధ్వర్యంలో డిగ్నిటీ ఈ-బైక్ షోరూంను స్థానిక ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,ఏఎస్‌పిఅర్ డిగ్నిటీ ఈ-బైక్స్ కంపెణీ పాల్‌డర్ జోడి యాకన్న,ఏఎస్‌పిఅర్ డిగ్నిటీ ఈ-బైక్స్ వైస్ చైర్మెన్ నిరంజన్,ఏఎస్‌పిఅర్ డిగ్నిటీ ఈ-బైక్స్ వైస్ చైర్మెన్ లింగమూర్తి,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,అర్ఎస్ఎస్ మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జి,కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డిలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తక్కువ ఖర్చు అంటే కేవలం విద్యుత్ చారి జంగ్ రూ.10లతో 100కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి సులభంగా ఉంటుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఇందన ధరలకు కేవలం ఈ-బైక్స్‌తో మాత్రమే ఖర్చును ఆదాచేసుకుని,ఆర్థికంగా నష్టపోకుండా ఉండోచ్చున్నారు.ఈ కార్యక్రమంలో డిగ్నిటీ ఈ- బైక్ షోరూం ప్రోప్రైటర్ వద్ది భవాణి ప్రసాద్,నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య,నర్సంపేట ఈ-బైక్ షోరూం మేనేజర్ మెహన్‌లాల్,వద్ది శ్రీనివాస్,సలుగు శ్రీనివాస్,పులి రామచంద్రు,చట్ల యాకయ్య,సలుగు వెంకన్న,పులి రమేష్,శ్రీనివాస్, గొట్టిముక్కుల యాకిరెడ్డి,అక్కెర పరిపూర్ణచారీ,మౌనేందర్, పూర్ణచందర్, మోహన్‌రెడ్డి,రాజులతోపాటు



# వరిలో తెగుళ్లు...రక్షణ చర్యలు

**పెద్దవంగర,అక్టోబర్ 14,ప్రభాతవార్త**


ఆహార పంటలలో అతి ముఖ్యమైనది వరి.ప్రస్తుతం మండలంలో వరి చిరు పొట్ట దశలో ఉంది.అయితే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా వరి పంటను వివిధ రకాల తెగుళ్ల ఆశించే ప్రమాదముందని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ అన్నారు.ఈ తెగుళ్లను రైతులు సకాలంలో గుర్తించి మందులను పిచికారి చేయాలి.లేకపోతే వరి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంటుందన్నారు.ముఖ్యంగా వరికి నష్టాన్ని కలుగజేసేవి అగ్గి తెగులు,బ్యాక్టీరియా ఎండాకు తెగుల,గింజ మచ్చ తెగులు,ఆకు ముడత,ఆకునల్లి ఎక్కువగా ఆశించే అవకాశం ఉంటుంది.ఈ తెగుళ్ల నివారణకు రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను తెలిపారు.

**అగ్గి తెగులు ;** ఈ తెగులు ఉధృతి సన్నరకం పంటలు ముఖ్యంగా బీపిటీ,హెచ్ఎంటీ సోనా,జైశ్రీరాం రకాలలో ఆకులపై నూలు కండే ఆకారంలో మచ్చలు ఏర్పడి ఒకదానితో ఒకటి కలిసి ఆకులు కాలిపోయినట్లు కనిపిస్తాయి.పూత దశలో చేరుకున్న పంటలో మెడ కింద నల్లటి మచ్చలు ఏర్పడి గోలుసు వేలాడుతుంది.

**నివారణ చర్యలు ;** వాతావరణంలో మబ్బులు కమ్ముకున్న సమయంలో వరి పోట్ట దశలో ఉంటే యూరియా 25 కిలోలు,పోటాష్ 25 కిలోల ఎరువును పోలంలో చల్లాలి.ట్రైసైక్లజోల్ లీటరు నీటిలో 0.6 గ్రాముల మందును కలిసి పిచికారి చేయాలి.

**మసీపెను ;** ప్రస్తుతం వరిలో ప్రారంభ దశలో ఉంది కాబటి దిని నివారణ బ్ర్ఫోఫైజీన్ మరియు ఏస్పేట్ 2.5 గ్రాములు పిచికారి చేసుకోవాలి.మధ్యాస్తంగా ఉంటే డైనోట్‌ఫూన్ 0.4 లేదా ఎతోఫెన్‌ఫ్రోక్స్ 2.5 మిల్లిలిటరు,ఎక్కువగా ఉంటే ఫైమ్‌ట్రోన్‌జైన్ 0.6 మిల్లీలిటర్ పిచికారి చేసుకోవాలి.

**ఆకుముడత;**వరిలో ఆకులు తెల్లగా అవడం కంకులు ఈనిన తర్వాత తెల్లగా అవ్వడం దీని లక్షణం దిని నివారణకు కార్టఫ్‌హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా కోరాజెన్ .03 గ్రాములు పిచికారి చేసుకోవాలన్నారు.



# మన ఊరు-మన బడి దేశానికే ఆదర్శం

**పెద్దవంగర,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు-మబ బడి ' కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఇంచార్జీ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాకారంతో తోమ్మిది లక్షల ఈజీఎస్ నిధులతో శుక్రవారం మండల కేంద్రంలోని వడ్డేకొత్తపల్లి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఎంపిటిసి సాయిని ఝాన్సీతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు బడులను కార్పోరేట్‌కు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం మన ఊరు-మన బడి ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ అశోక్,వార్డు సభ్యులు జనార్ధన్,మల్లేష్,బిఆర్ఎస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్,మల్లీకార్జునచారి ,కుమారస్వామి, ఉషయ్య, సుభాష్,రవేష్,యాకయ్య,ప్రదానోపాధ్యాయులు సురేష్,జనార్ధన్ తదితరులు పాల్గోన్నారు.



# ప్రాథమిక వైద్య ఉప కేంద్రం తనిఖీ

**చిన్నగూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య ఉప కేంద్రాన్ని వైద్యాధికారి కర్ణాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య ఉపకేంద్రం మరియు జయ్యారం గ్రామంలో ప్రాథమిక వైద్యారోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దీర్ఘకాలిక వ్యాధులైన టిబి, కుష్టు, ఇతర రోగాల గురించి ఏఎన్ఎంకు అవగాహన కల్పించి వారిని సకాలంలో గుర్తించి పిహెచ్సీకి పంపించాలన్నారు. ఈ నెల 19వ తారీఖున ఉగ్గంపల్లి పిఎచ్‌సీలో టిబి క్యాంపును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీ

**చిన్నగూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని దాశరథి సెంటర్లో పోలీసులు వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై బదావత్ రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా నుండి మరిపెడ బంగ్లా వైపు వెళుతున్న వాహనదారులను ఆపి వాహనాలపై ఉన్న పెండింగ్ ఫైన్లను, డ్రైవింగ్ లైసెన్సు, కాలుష్య రహిత పత్రాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగానే డ్రంక్ అండ్ డ్రైవింగ్ టెస్టులు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మంగ్యా, పోలీస్ సిబ్బంది సోమన్న, మోహన్,పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# కుల వృత్తులకు ప్రభుత్వం పెద్దపీట

**నర్సింహులపేట,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులకు పెద్దపీట వేస్తుందని ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులుగా నియమితులైన చల్లమల్ల వెంకన్నను



సన్మానించారు.అనంతరం ఎంపిపి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఅర్ కులవృత్తుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ఎన్నో సంక్షేమాలు ప్రవేశపెడ్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా మన్ననలు పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి చింత కళమ్మ,తెరాస గ్రామశాఖ అధ్యక్షులు గుజి వీరస్వామి,సోషల్ మీడియా ఇంచార్జీ విక్రమ్,నాయకులు వెంకట్‌రెడ్డి,గౌడ సంఘం ప సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటరుణాలు అందించాలి

**నర్సింహులపేట,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

రైతులకు తక్షణమే పంటరుణాలు అందించాలని మండల యూత్ కాంగ్రేస్ నాయకులు చిర్ర సతీష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని పడమటిగూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రైతులకు తమకు కావల్సిన పెట్టుబడి సహాయం కోసం ప్రతి రోజు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నప్పటికి బ్యాంక్ అధికారులు మాత్రం రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ఇప్పటికైన అధికారులు స ్పందించి ఏలాంటి షరతులు లేకుండా పంటరుణాలు ఇవ్వాలని,లేనిచో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# కాకతీయ టయోటా షోరూంలో లాంచ్ అయిన హైరైడర్

**జనగామ, అక్టోబరు 14, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలో జనగామ బ్రాంచ్ కాకతీయ టయోటా షోరూంలో శుక్రవారం నూతనంగా టయోటా అర్బన్ క్రూజర్ హైరైడర్ కారును ముఖ్య అతిథులు హాజరై లాంచ్ చేశారు. ఈసందర్భంగా జనగామ ఎన్ఎంఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో సిహెచ్.మధుసూదన్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టేట్ హెడ్ పవన్ హాజరై కారును లాంచ్ చేశారు. ఈ



కార్యక్రమంలో షోరూం ఏఎస్ఎం కిరణ్, మేనేజర్ కళ్యాణ్‌కుమార్, ఎస్‌వో కుమార్ తదితరులు హాజరయ్యారు.

# ఈ నెల 18న రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ సర్వసభ్య సమావేశం 22-07-2022న జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వలన సర్వసభ్య సమావేశం నిర్వహించలేదని రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక కోసం ఈ నెల 18న నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశం లయన్స్ క్లబ్ భవనంలో సాయంత్రం ఐదు గంటలకు ఏర్పాటుచేయడం జరిగిందని సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# పోడు భూముల సర్వేలో పాల్గొంటాం

## అటవీ ఉద్యోగుల సంఘం

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు జరుగుతున్న సర్వేలో జిల్లా వ్యాప్తంగా తాము పాల్గొనబోమని తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకున్నట్లు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, జోనల్ కార్యదర్శి బి.సాంబు తెలిపారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఎదుగుదలలో ఉన్న ప్లాంటేషన్‌ను కొంతమంది ధ్వంసం చేసిన నేపథ్యంలో దీనిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా తాము పోడు సర్వేకు దూరంగా ఉంటామని ఈనెల 13న ఎఫ్‌డిఓ, ఆర్డీఓల ముందు స్పష్టం చేసిన అసోసియేషన్ ప్రతినిధులు మీడియా ముందు కూడా ప్రకటించిన విశయం తెలిసిందే. అయితే ప్లాంటేషన్‌లో మొక్కలు నరికిన సంఘటనలో గురువారం సాయంత్రం ఐదుగురిని పోలీసులు అరెస్టు చేయడంతో తాము పునరాలోచించినట్లు సాంబు తెలిపారు. అంతేకాకుండా జిల్లా అటవీ అధికారితో జరిపిన చర్చల సందర్భంగా ప్రభుత్వ పాలసీని వ్యతిరేకించవద్దని, పోడు భూముల సర్వే ఆపకూడదని సూచించారు. అటవీ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం ప్లాంటేషన్‌ను ధ్వంసం చేసిన వారిని పోలీసులు అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నందున సర్వే ప్రక్రియలో యదావిధిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారని, మొక్కల ధ్వంసానికి సంబంధించి సిబ్బందిపై చర్యలు తీసుకోబోమని హామీ ఇచ్చారని తెలిపారు. వీటన్నింటి నేపథ్యంలో తాము పోడు సర్వేలో ఎప్పటిలాగే శుక్రవారం నుండి పాల్గొం టున్నామని సాంబు తెలిపారు. ప్లాంటేషన్‌లో మొక్కలు నరికిన వారితో పాటు వారిని ఇందుకు ప్రేరేపించిన వారిపై కూడా పోలీ సులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సాంబు కోరారు.



# అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలి

*గంగారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

ఆదివాసీ గిరిజనుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న అటవీ సంరక్షణ నియమాలను పాలకులు వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకుడు పుల్లన్న డిమాండ్ చేసారు. మండలంలోని పందెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సంఘం గంగారం, కొత్తగూడ మండలాల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని అమ్మకాలకు ప్రయోగశాలగా మార్చిందని, అభివృద్ధి పేరుతో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై, అడవులపై హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ గిరిజనులను బలవంతంగా వారి భూముల నుండి గెంటివేసి వాటిని బడా కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. పాలకవర్గాలకు ఎదురుతిరిగి ప్రశ్నించిన ఆదివాసులను మట్టుబెడుతున్నారని, ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న వారిని ఎన్‌కౌంటర్ల పేరుతో హతమారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కొందరిపై పిడియాక్టులు నమోదు చేసి సంవత్సరాల తరబడి జైళ్లల్లో నిర్బంధిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఆదివాసీ గిరిజనులకు చట్టాలపై అవగాహన కలిగించే లక్ష్యంతో ఈనెల 29న కొత్తగూడ మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ ప్రజానీకం అధిక సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల రైతుకూలీ సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జీవన్, కార్యదర్శి సాంబరాజు, గంగారం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పూనెం పాపారావు, బానోతు లక్ష్మణ్, నాయకులు జోగ రాములు, పడిగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోను కలిసిన తీన్మార్ మల్లన్న టీమ్

*బచ్చన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

బచ్చన్నపేట ఎమ్మార్వో వినయలతను తీన్మార్ మల్లన్న టీం జనగామ



జిల్లా కమిటీ తరుపున శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా ఇన్‌చార్జి తుప్పతి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మీవంతు కృషిచేయాలని ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేయగా ఎమ్మార్వో సానుకూలంగా స్పందిస్తూ సమస్య ఉన్న ప్రతీరైతు నేరుగా తనను కలవచ్చునని చెప్పారన్నారు. అనంతరం మర్యాదపూర్వకంగా పూలబూకేను ఎమ్మార్వోకు అందించారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా సీనియర్ నాయకుడు పర్వతం నర్సింహులు ఉన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ డిప్యూటీ

*జఫర్‌గడ్, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామ సర్పంచ్ గాదెపాక సువర్ణ మామ గాదెపాక పాల్ దశదినకర్మలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీపీ గాదెపాక అయోధ్య తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి టీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్‌రావు సుధాకర్‌బాబు, రమేష్, పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబానికి సర్పంచ్ ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

మండలంలోని తాటికొండ గ్రామంలోని 11వ వార్డులో గట్ల రుకున



అనారోగ్య కారణాలతో గురువారం మృతిచెందింది. ఈసందర్భంగా శుక్రవారం గ్రామసర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో భేతి భాస్కర్‌రెడ్డి, తాటికొండ సంపత్, గుమ్మల కిష్టయ్య, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త:*

మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందిన గొర్ల యాదగిరి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయాన్ని బచ్చన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డోజు రవీంద్రచారి, గడ్డం అచ్చయ్య, జంధ్యాల సురేష్, గద్దరాజు, శ్రీకాంత్, శ్రీధర్, ఎల్లరాజశేఖర్, సత్తయ్య పాల్గొన్నారు.






# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

*కేసముద్రం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ఎంఎంఎస్ మెటీరియల్



అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బీరం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని నిరుపేద విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా సాయ మందించడం హర్షణీయమన్నారు. ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, ప్రతినిధులు మేకల కృష్ణయ్య, ఆగుర్తి సురేష్, బొక్క వెంకన్న, ఉపాధ్యాయ సిబ్బంది రాజు, కృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, సంధ్య, ఝాన్సీ పాల్గొన్నారు.

# సిసిపిఎ చట్టం గురించి తెలుసుకోవాలి

*కేసముద్రం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

సిసిపిఎ చట్టం-1986, 2019 గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు మంగళపల్లి హుసేన్, ఆల్ ఇండియా ప్రజా లేబర్ పార్టీ అధ్యక్షుడు బట్టు శ్రీనివాస్



కోరారు. కేసముద్రం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగించేందుకు ఈనెల 30న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో నిర్వహిస్తున్న సదస్సును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈమేరకు అవగాహన సదస్సుకు చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రతి వినియోగదారుడు వస్తువు కొనుగోలు చేయగానే బిల్ ్స తప్పనిసరిగా తీసుకోవాలని, వస్తువుల నాణ్యతను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, శ్రీరామ్ నవీన్, విజయకుమార్, స్టాలిన్, పానుగంటి విష్ణువర్థన్, విక్రమ్‌కుమార్, శంకర్, లింగమూర్తి పాల్గొన్నారు.

# బాధిత కాంగ్రెస్ కుటుంబానికి అండగా నిలిచిన ఎంపిటిసి నాగమణి

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*

మండల పరిధి చిన్నకిష్టాపురం సర్వన్‌తండా గ్రామానికి చెందిన బాధిత కాంగ్రెస్ కుటుంబానికి సీతంపేట ఎంపిటిసి, ఇల్లందు నియోజకవర్గ మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి బియ్యం, ఆర్థిక సహయం అందించి అండగా నిలిచారు. చిన్నకిష్టాపురం సర్వన్‌తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త మాళోత్ బావ్‌సింగ్ తండ్రి మాళోత్ హచ్యా కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమే పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళ్ళు అర్పించారు. అనంతరం భావ్‌సింగ్‌తో మాట్లాడి మృతికిగల కారణాలు తెలుసుకొని 50కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం చెప్పినట్లు ఆమే తెలిపారు. ఈకార్యక్రమంలో సర్వన్‌తండా నాయకులు లాల్‌సింగ్, మాళోత్ రామారావు, బాణోత్ వీరన్న, బాణోత్ రాహుల్, మాళోత్ రాంజీ, తదితరులు ఆమే వెంట ఉన్నారు.

# కలుషితం లేని ఆహారం అందించడం సామాజిక బాధ్యత

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జీవన ప్రమాణాలు పెంచేందుకు కలుషితం లేని ఆహారం అందించడమే సామాజిక బాధ్యతగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఆహార భద్రత చట్టంపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు జిల్లాస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ కలుషితం లేని ఆహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. వినియోగదారుల సమాచార కేంద్రం ఏర్పాటు చేస్తామని తద్వారా అవగాహన పెంచుతామన్నారు. ప్రధానంగా తాగునీరు వల్ల కలుషితం పెరిగిపోతుందని సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహాల్లో పాఠశాలలో విద్యార్థుల భోజనాలకు సన్నబియ్యాన్ని అందించడం జరుగుతున్నదని తెలియచేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీ మహిళలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులు కలుషితానికి కూడా దారితీస్తున్నాయని ప్రజలు గ్రహించాలన్నారు. ఆహారం తీసుకోవడంలో తొందరపాటు తగదని పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విజిలెన్స్ కమిటీలను పటిష్ట పరుస్తామని గ్రామస్థాయిలో చైతన్యం చేసేందుకు కార్యక్రమాలు చేపడుతామన్నారు. కల్తీ ఆహారంపై నిగా పెంచుతామని అనుమతి లేని వాటర్‌ప్లాంట్లను నిరోధిస్తామన్నారు. కల్తీ ఆహారాలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు డీఆర్‌డీవో కార్యాలయంలో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, పౌరసరఫరాల అధికారిని రోజారాణి, సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగునవీన్‌కుమార్ శర్మ, స్వచ్చంద సంస్థ నిర్వాహకులు సాదిక్‌అలీ, జిల్లా అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# పర్మిట్‌రూం పేరుతో వైన్స్ షాపుల ఇష్టా రాజ్యం, ఎక్సైజ్ నిబంధనలు బేఖాతర్

### కొన్ని చోట్ల బార్లనే తలదన్నేలా వైన్స్ షాపుల సిట్టింగులు
### రోడ్లమీదనే మద్యం సేవిస్తున్న మందుబాబులు
### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
### తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు వాహనదారులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదానం:** గ్రేటర్ వరంగల్ నగరంలో మెయిన్ రోడ్డు, ఆలయ, పాఠశాలల సమీపంలోనే మద్యం దుకాణాలు వెలిశాయి. నగరంలో పలుచోట్ల మెయిన్ రోడ్డుపైనే మద్యం దుకాణాలు వెలువడం వాటి ఎదుటే విచ్చలవిడిగా మందుబాబులు గంటల తరబడి వాహనాలు పార్కింగ్ చేసి మద్యం సేవించడం ద్వారాసామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇప్పటికే ఇరుకు రోడ్లతో నగర ప్రజలు నరకం చూస్తుంటే దీనికి తోడ జనావాసాల మధ్య వైన్సులు ఉండడం వల్ల సామాన్య ప్రజలు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల వైన్స్ దుకాణాల ఎదుట విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా తిను బండారాలను ఎలాంటి పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా రోడ్లపైనే క్యాంటీన్‌లను నడుపుకుంటూ మద్యం దుకాణాల యజమానులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సంబంధిత అధికారులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుంది. మద్యం షాపుల ఎదుట బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని పట్టించుకోకుండా ఆ పరిసర ప్రాంతాల్లోనే అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ మద్యం దుకాణాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తుంది. కొంత మంది రోజువారి కూలీలపై కాస్తయినా కనికరం లేకుండా చలాన్లు విధిస్తూ, కేసులు నమోదు చేస్తూ ప్రజల ఊపిరిని ఆదాయంగా మార్చి రాష్ట్ర ఖజానాకు కొంత డీలీల పేరుతో ఇటు అధికారులు ఇన్సెంటీవ్‌ల పేరిట ఆదాయం పెంచుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాక, సంబంధిత అధికారులు మామూళ్ల మత్తు వదిలి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న వైన్స్‌దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# గ్రూప్-I పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అధికారులకు శిక్షణ కార్యక్రమం
### శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా



**భూపాలపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త** ఈనెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేవ్‌మిశ్రా అన్నారు. గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం సంబందిత అధికారులకు ఇల్లందు క్లబ్‌లో అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు సంబందించిన ముఖ్యమైన నియమ నిభందనల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నియమ నిభందనల ప్రకారం నిర్వహించాలని, పరీక్షల విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని కోరారు. జిల్లాలో గ్రూప్-1 పరీక్షలకు 9 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈనెల 16న ఉదయం 10.30 నుండి మద్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదూపాయాలు కల్పించాలని, సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందజేయాలని, రూట్ అధికారులు 3 విభాగాలుగా విభజించి పరీక్షల నిర్వహణలో ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్డీఓ శ్రీనివాస్, డీఈఓ రాజేందర్, ఏఓ మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్

# మార్గదర్శకాలు పాటించాలి

### గ్రూపు 1 పరీక్షలు సజావుగా నిర్వహించాలి
### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మార్గదర్శకాలు, నియమ నిబంధలను సమగ్ర అవగాహన చేసుకొని గ్రూపు 1 పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ మార్గదర్శకాలకు సంబంధించిన చెక్‌లిస్టును పూర్తిగా అవగాహన చేసుకుని పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థులు ఉదయం 8:30 నుండి 10:15 లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆర్టీసీ సేవలను జిల్లాలోని వివిధ గ్రామాల నుండి రూట్ మ్యాప్‌ల వారిగా అధిక సంఖ్యలో బస్సులను నడపాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో బందోబస్తు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద మహిళా పోలీసులు తప్పనిసరిగా ఉండాలని, పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్‌ను అమలు చేయాలని ట్రాఫిక్ సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అధికారులు విల్సన్, కొమురయ్య, రమేష్, అబ్దుల్ హై, రమేష్ రాథోడ్, జనార్ధన్ రెడ్డి, ప్రసన్న రాణి, నాగభవాని, పాల్గొన్నారు.

## గుప్త నిధుల త్రవ్వకాలకు

# పాల్పడుతున్న ముఠా అరెస్టు

### వరంగల్ పోలీసు కమిషనర్ డా.తరుణ్‌జోషి



**వరంగల్ క్రైమ్, ప్రబాతవార్త:** వరంగల్ నగర శివారు ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం త్రవ్వకాలకు పాల్పడతున్న ముఠాకు చెందిన తొమ్మిది మందిని సంగెం పోలీసులు శుక్రవారం అర్‌స్ట చేయగా మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ముఠా సభ్యుల నుండి ఒక జె.సి.బి, ఆటోను స్వాదీనం చేసుకున్నారు. అరేస్టు చేసిన వారిలో వరంగల్, హనుమకొండ జిల్లాలకు చేందిన మద్దిరాల వేంకటేశ్వర్లు, కుందారపు భాస్కర్, బజ్జల మధు, నాంపెల్లి భిక్షపతి, యాట పూర్ణంచదర్, కావలి హరికుమార్ మహ్మద్ అజారుద్దీన్, దాసు రవిశంకర్, మహ్మద్ యాకూబ్ పాషా ఉన్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిదుతుండు జె.సి.బి డ్రైవర్ మధుసూదన్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి వెంకటలక్ష్మి వివరాలను వెల్లడిస్తూ ఈ ముఠాలోని ప్రధాన నిందితులైన మద్దిరాల వెంరటేశ్వర్లు, కుందారపు భాస్కర్ ఇరువురు మిగతా వారితో కలిసి చింత నెక్కొండలోని యాట పూర్ణచందర్ అను జ్యోతిష్యుడు సంప్రదించడంతో సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామ శివారులోని ఎస్. ఆర్.ఎస్.పికెనాల్ కు ప్రక్కనే వున్న రామలింగేశ్వరస్వామి లక్ష్మినరసింహస్వామి పురాతన దేవాలయల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో గుప్తనిధులు ఉన్నాయని జ్యాతిష్యుడు చెప్పడంతో నింధుతులు ప్రస్తుతం పరారీలో ఉన్న మధుపూధన్ రెడ్డికు చెందిన జె.సి.పి తీసుకోని తవ్వకాలకు పాల్పడ్డారు. ఈ ముఠా ఈ నెల 8వ తుది రాత్రి సమయంలో తీగరాజుపల్లి గ్రామ శివారులోని ఆలయాలి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగినట్లుగా గుర్తించిన గ్రామ సర్పంచ్ పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చుసుకున్న సంగెం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మామునూర్ ఏసిపి అదేశాల మేరకు అందిన సమాచారంతో నాయుడు పెట్రోల్‌పంపు ప్రాంతంలోని నందితుడి జేసీబి షెడ్‌లో ఉన్న నిందుతులను అదుపులోకి తీపుకుని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరంచారు. నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభకనబరిచిన మామునూర్ ఎసిపి నరేష్ కుమార్, ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై దేవెందర్ లను అభినందించారు.

